ప్రజాశక్తి
ఆదివారం 28 జనవరి 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

రబీ ఉత్పత్తుల భారీ తగ్గుదల

- వర్షాభావం, తుపానుతో అల్లాడిన రైతులు
- తగ్గిపోయిన మినుము, పెసర విస్తీర్ణం
- జొన్న, మొక్కజొన్న పంటలకూ నిరాసక్తత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాలో రబీలో అపరాల సాగు గణనీయంగాతగ్గింది. ప్రధానంగా మినుము, పెసర, శనగ పంటల విస్తీర్ణం గతేడాది కన్నా ఈఏడాది తగ్గిపోయింది. రబీలో గుంటూరు జిల్లాలో 1.80 లక్షల ఎకరాల్లో పంటలనుసాగు చేయాల్సి ఉండగా కేవలం 42 వేల ఎకరాల్లోనే పంటలు వేశారు. పల్నాడు జిల్లాలో 1.42 లక్షల ఎకరాల్లో సాగు.జరగాల్సి ఉండగా ఇప్పటివరకు 70 వేల ఎకరాల్లోనే రబీ పంటలు వేశారు. పల్నాడు జిల్లాలో కంది విస్తీర్ణంమాత్రం స్వల్పంగా పెరిగింది. సాధారణ విస్తీర్ణం 4500 ఎకరాలు కాగా ఈఏడాది 8500 ఎకరాల్లో కంది సాగు చేశారు. రబీలో సాగుచేసిన శనగ డిసెంబరులో వచ్చిన తుపానుకు తుడిచిపెట్టుకుపోయింది. దీంతో తక్కువ విస్తీర్ణంలో సాగు చేసిన మినుము,పెసర, శనగ పంటలకు నష్టం జరిగింది. గుంటూరు,పల్నాడు జిల్లాల్లో అధిక వర్షాల వల్ల దాదాపు వారం పాటు పొలాల్లో నీరు నిలిచిపోవడం, ఖరీఫ్ పంటలు దెబ్బతినడం, వాటిని తొలగించిన తరువాత భూమిలో ఉన్న తేమ వల్ల జొన్న, మొక్కజొన్న సాగు చేసేందుకు అవకాశం ఉన్నా గత ఏడాది సరైన ధరలు లేకపోవడంతో రైతులు నిరాశతో ఉన్నారు. అలాగే కాల్వల నుంచినీరు ఇచ్చే అవకాశం లేదని జొన్న, మొక్కజొన్న వేయరాదని వ్యవసాయశాఖ అధికారులు చెప్పడంతో రైతులు ఈ రెండు పంటల సాగుకు కూడా ఆసక్తి చూపలేదు. ప్రధానంగా గుంటూరు జిల్లాలో వరి సాగు చేసిన 1.50 లక్షల ఎకరాలు, పల్నాడు జిల్లాలో వరి సాగు చేసిన మరో 40 వేల ఎకరాల్లో రెండో పంటగా జొన్న, మొక్కజొన్న సాగుచేయాల్సి ఉండగా కనీసం 20 శాతం విస్తీర్ణంలో కూడా వేయలేదు. గుంటూరు జిల్లాలో 51 వేల ఎకరాలు జొన్న సాగు చేస్తారని అంచనా కాగా గతనెలాఖరు వరకు 3500 ఎకరాల్లోనే సాగు చేశారు. అలాగే మొక్కజొన్న సాగు కూడా 50 వేల ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా కాగా ఇప్పటి వరకు కేవలం ఐదు వేల ఎకరాల్లోనే వేశారు. 22 వేల ఎకరాల్లో శనగ సాగు చేస్తారని అంచనా ఉండగా నవంబరులోనే 24 వేల ఎకరాల్లో శనగ వేశారు. అయితే దాదాపు 10 వేల ఎకరాల్లో శనగ పైరు తుపానుకు నీట మునిగి దెబ్బతింది. 15 వేల ఎకరాల్లో మినుము సాగు అవుతుందని అంచనా వేయగా కేవలం 5500 ఎకరాల్లో సాగు అయింది. పల్నాడు జిల్లాలో 20 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయాల్సి ఉండగా 7 వేల ఎకరాలలో సాగు చేశారు. 25 వేల ఎకరాల్లో శనగ సాగుచేస్తారని అంచనా కాగా 40 వేల ఎకరాల్లో సాగు చేశారు. 5 వేల ఎకరాల్లో మినుము సాగు చేయాల్సి ఉండగా నాలుగు వేల ఎకరాల్లోనే సాగు చేశారు. రబీలో అక్టోబరు, నవంబరులోనే సాగు చేసినమినుము, శనగ, మొక్కజొన్న పంటలు దాదాపు 30 శాతం వరకు డిసెంబరులో వచ్చిన మిచౌంగ్ తుపానుకు దెబ్బతిన్నాయి. దీంతోఈ ఏడాది గుంటూరు,పల్నాడు జిల్లాల్లో జొన్న,మొక్కజొన్న, శనగ, మినుము,పెసర పంటల దిగుబడి గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. విస్తీర్ణం తగ్గుదలతో పాటు తుపాను వల్ల కొంత దెబ్బతినడంతో దిగుబడులు భారీగా తగ్గనున్నాయి.

అమృత హస్తం నాటికలో ఒక దృశ్యం

8లో

గుంటూరు కళాపరిషత్ నాటకోత్సవాలు ప్రారంభం

రేపటి నుంచి యార్డులో ఉచిత భోజనం

2లో

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

వార్త మెయిన్‌లో

సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులు

ప్రతిభా పురస్కార సభలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు

సాగు, తాగునీరు లేక అవస్థలు

- వరికపూడిశెల పనులు వెంటనే ప్రారంభించాలి
- అఖిలపక్షం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసనలో వక్తలు
- గేటు మూసి నాయకులను అడ్డుకున్న పోలీసులు
- స్వల్ప ఉద్రిక్తత.. పోలీసుల లాఠీ ఛార్జీ.. పలువురు అరెస్ట్.. విడుదల

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గుక్కెడు తాగు నీరు కోసం అవస్థలు పడుతున్నాం సాగు నీరు లేక వలసలు వెళుతున్నాం వరికపూడిసెల ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయితే 100 గ్రామాలకు పైగా తాగునీరు లక్ష ఎకరాలకు సాగు నీరు అందడం ద్వారా వెల్దుర్తి, బొల్లాపల్లి, రెంతచింతల, ఎర్రగొండపాలెం, మాచర్ల మండలాలు సస్యశ్యామలం అవుతాయని అటువంటి ప్రాజెక్టు త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ వరికపూడిశెల జల సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం అఖిలపక్ష నాయకులు స్థానిక వినుకొండ రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయం వద్ద నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంవరకు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. ప్రదర్శనలో సిపిఎం, సిపిఐ, టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. భారీ ర్యాలీ కలెక్టరేట్‌కు వచ్చిన క్రమంలో మోహరించిన పోలీసులు కలెక్టరేట్ గేట్లు మూసి అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో నాయకులకు పోలీసులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. అధికారులను కలిసి తమ గోడు వెళ్లబోసుకునేందుకు కలెక్టరేట్ లోకి వెళ్ళనివ్వాలని రైతులు కోరగా పోలీసులు దురుసుగా వ్యవహరించడంతో వాగ్వాదం చోటు చేసుకుంది.

2లో

నరసరావుపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న అఖిలపక్షం నాయకులు

పల్నాడు జిల్లా కలెక్టరేట్ వద్ద బైఠాయించి నిరసన తెలుపుతున్న అఖిలపక్షం నాయకులు

నేడు అగ్ని బాధిత రైతు సదస్సు

జయప్రదం చేయాలని నాయకుల పిలుపు

ప్రజాశక్తి-దుగ్గిరాల

దుగ్గిరాలలోని శుభం మహేశ్వరి కోల్డుస్టోరేజ్‌లో జనవరి 19న చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో పసుపు రైతుల సరుకు పూర్తిగా దగ్ధమయ్యింది. దాదాపు 20వేల బస్తాలకు పైగా ఆహుతయ్యింది. ఈ పరిస్థితుల్లో బాధత రైతులకు న్యాయం చేయాలని కోరుతూ సదస్సు నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం నాయకులు తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు దుగ్గిరాల పసుపు వ్యాపారుల అసోసియేషన్ హాల్లో నిర్వహించే సదస్సులు బాధిత రైతులు, వారికి మద్దతు తెలిపే వారు పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు ఎస్ యోగేశ్వరరావు, వై బ్రహ్మేశ్వరరావు, వ్యకాస మండల కార్యదర్శి జెట్టి బాలరాజు, కౌలు రైతు సంఘ ం మండల కార్యదర్శి ఎం నాగమల్లేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో కోరారు.

ఇవిఎం గోడౌన్ తనిఖీ చేసిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మాసాంత తనిఖీలలో భాగంగా శనివారం గుంటూరు ఆర్డీఒ కార్యాలయ ఆవరణలోని ఇవిఎంలు భద్రపరిచిన గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తనిఖీ చేశారు. గోడౌన్ షట్టర్లకు వేసిన తాళాల సీళ్ల పరిశీలిం చారు. ఇవిఎంల భద్రత విషయంలో రాజీపడకుండా అన్ని చర్యలూ పకడ్బందీగా తీసుకోవాలని కలెక్టర్ అధికారుల్ని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ అగ్నిమాపక శాఖాధికారి కృష్ణారెడ్డి, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దారు సాంబశివరావు, ఆర్అండ్‌బి డెప్యూటీ ఈఈ నాగిరెడ్డి, కలెక్టరేట కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ శిరీష, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మధుమేహం, కేన్సర్‌పై నేడు అవగాహన సభ

ప్రజాశక్తి-గుంటూరు : అవగాహన ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్య సభలో భాగంగా నేడు మధుమేహం, కేన్సర్‌పై ఆరోగ్య సభ నిర్వహిస్తున్నట్లు అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. స్థానిక అరండల్‌పేట 15/1లోని సంస్థ కార్యలయంలో ఉదయం 11 గంటలకు సభ జరుగుతుందన్నారు. ఈ సభలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రావెళ్ల నీరేన్ ప్రధాన వక్తగా పాల్గొంటారని అన్నారు. రోజువారీ ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, జ్వరాలు, అన్ని రకాల నొప్పుల నివారణ, తదితర విషయాలపై మాట్లాడతారని, సందేహాలను నివృత్తి చేస్తారని, కావున ఆరోగ్యశ్రేయోభిలాషులు అందరూ హాజరు కావాలని కోరారు.

సమర్ధవంతంగా పనిచేయండి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి :ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ వార్డులో లోటు పాట్లను సవరిస్తూ సక్రమంగా విధులను నిర్వహించాలని సూపరింటెం డెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఉదయం 9.15 గంటల నుంచి మధ్యాహ్నం 2.15 వరకు ఏకధాటిగా వార్డులను ఆయన పరిశీలించారు. ముఖ్యంగా ఎముకలు, కీళ్ల విభాగం, గ్యాస్ట్రో ఎంటరాలజి , జనరల్ సర్జరీ, ఎక్స్ రే , ఈ హెచ్ యస్ ఓపి లను ఆయన పరిశీలించారు. ఎముకలు కీళ్ల ఓపి ని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది పీజీలు ఉన్నారంటూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్యాస్ట్రో ఎంటరాలజి లో కొద్ది గా మార్పులు చేర్పులు చేసారు. మగవారికి, మహిళలకు వేరువేరుగా గదులను కేటాయించాలని అయన ఆదేశించారు. ఒక అసిస్టెంట్, ప్రొఫెసర్ లేకుండా ఓపి ఎలా నిర్వహిస్తారని అయన ప్రశ్నించారు. ఒకేరోజు ముగ్గురు వైద్యులు లేకుండా ఓపి ని వదిలివేసి కాన్ఫరెన్స్ ల కు ఎలా వెళతారని అయన అన్నారు. మరోసారి ఆలా జరగకుండా బయటకు వెళ్లే సమయం లో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఓపికి అవసరమైన పరికరాలను, ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆ తర్వాత ఈ హెచ్ యస్ ఓపి ని పరిశీలించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి రోజు ఎంతమంది వస్తున్నారంటూ ఆయన సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం న్యూరో సర్జరీ వార్డును పరిశీలించారు. రోగులకు అవసరమైన మందులను ఎప్పటికప్పుడు తెచ్చుకునే విధంగా నర్సింగ్ సిబ్బంది శ్రద్ధ పెట్టాలని అయన చెప్పారు. మందులు అందుబాటులో లేకపోతే వెంటనే లోకల్ పర్చస్ కింద తెచ్చుకోవాలన్నారు. ఈ విషయంలో మెడికల్ ఆఫీసర్ ను సంప్రదించాలని లేనిపక్షంలో తనను సంప్రదించాలని అయన తెలిపారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, సివిల్ సర్జన్ ఆర్ఎంఒ డాక్టర్ సతీష్ కుమార్ , నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని పాల్గొన్నారు.

సాగు, తాగునీరు లేక అవస్థలు

(మొదటిపేజీ తరువాయి)

పోలీసులు రైతులపై లాఠీ ఛార్జ్ చేశారు. రైతులకు పోలీసులకు జరిగిన తోపులాటలో రైతులను కొట్టుకుంటూ నెట్టుకుంటు పోలీసులకు ఎదురు తిరిగిన రైతులను పోలీసు జీపులో ఎక్కించుకొని తీసుకువెళ్లారు. దీంతో సిపిఎం, సిపిఐ, టిడిపి, జనసేన నాయకులు రోడ్డుపై భైఠాయించి అరెస్ట్ చేసిన రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు చేసేది లేక అదుపులోకి తీసుకున్న రైతులను విడుదల చేశారు. పోలీసులు రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అట్టహాసంగా శంకుస్థాపన చేసి 75 రోజులు దాటినా పనులు మొదలు పెట్టలేదని రాజకీయ లబ్ది కోసమే వరికపూడిశెలకు శంకుస్థాపన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర అటవీ, వన్యప్రాణుల సంరక్షణ శాఖ అనుమతులు వచ్చాయని ప్రచారం చేస్తున్నారని ఆ అనుమతులు ఎందుకు బహిర్గతం చేయడం లేదని విమర్శించారు. సిపిఎం, సిపిఐ నాయకులు కొత్తపల్లి హనుమంత రెడ్డి, ఏ. మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ వరికపూడిసెలను ఆయా రాజకీయ పార్టీలు రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నాయని పనులు మాత్రం ముందుకు సాగడం లేదని ఈ నేపథ్యంలోనే అఖిలపక్షాల ఆధ్వర్యంలో వరిక పూడిసెల జలసాధన సమితి పేరిట కమిటీ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని ఆ పోరాటంలో భాగంగానే కలెక్టరేట్ ముట్టడించా మని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రాజెక్టు పనులు మొదలు పెట్టకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. టిడిపి మాచర్ల, నరసరావు పేట నియోజకవర్గ ఇంచార్జ్ లు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం పోరాటం చేస్తుంటే పోలీసులు అడ్డుకొని లాఠీచార్జి చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో వస్తున్న నష్టాలతో క్రమంగా రైతులు వ్యవసాయానికి దూరమవుతున్నారని జీవన మనుగడ కోసం వలస వెళ్లి ఇతర మార్గాలను ఎంచుకుంటున్నా రన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే వరికపూడిశెల ప్రాజెక్టు మొదలుపెట్టి త్వరగా నిర్మాణం పూర్తి చేస్తామని పల్నాడు సస్యశ్యామలం చేస్తామని హామీ ఇస్తున్నామ న్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు ,యువనాయకులు డాక్టర్ కడియాలు లలిత సాగర్, తెలుగు యువత పల్నాడు జిల్లా అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి అధిక సంఖ్యలో వరిక జలసాధన సమితి,సిపిఎం, సిపిఐ, టిడిపి ,జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఆందోళనకారులకు పోలీసులకు వాగ్వాదం

కలెక్టరేట్ గేటు మూస్తున్న పోలీసులు

పర్యావరణ పరిరక్షణ ప్రణాళికలు సిద్ధం చేయండి

- జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

జాతీయ హరిత ట్రిబ్యూనల్ మార్గదర్శకాల ప్రకారం జిల్లా పర్యావరణ పరిరక్షణ ప్రణాళికకు సంబంధిత శాఖలు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి నిర్దేశిత సమయంలోగా పూర్తి స్థాయిలో అమలుకు పటిష్ట ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా పర్యావరణ పరిరక్షణ ప్రణాళికా సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వివిధ వ్యవస్థల ద్వారా ఉత్పన్నమయ్యే వ్యర్థాలను సమగ్రంగా నిర్వహించటానికి తీసుకోవాల్సిన చర్యలపై జాతీయ హరిత ట్రిబ్యూనల్ మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. దీని ప్రకారం సాలిడ్, బయో, ఈ-వేస్ట్‌ల నిర్వహణ, గాలి, నీరు, మైన్స్, ధ్వని కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, పూర్తి స్థాయిలో మరింత మెరుగ్గా చేపట్టడానికి అవసరమైన కార్యక్రమాలను పూర్తి చేయటానికి నిర్దేశిత సమయంతో ప్రతిపాదనలు అందించాలన్నారు. సాలిడ్‌వేస్ట్, ఈ-వేస్ట్‌ల నిర్వహణను మున్సిపాల్టీలు, పంచాయితీలు సక్రమంగా చేపట్టేందుకు మున్సిపల్ కమిషనర్లు, పంచాయితీ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన అంశమైన వ్యర్థాల నిర్వహణకు చేపడుతున్న కార్యక్రమాలను అత్యతంత ప్రాధన్యాత ఇచ్చి సంబంధిత శాఖలు పటిష్టంగా అమలు చేయాలన్నారు. సమావేశంలో డీఎఫ్ఓ మహబూబ్ బాషా, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు నారాయణ, పరిశ్రమల శాఖ జీఎం మదనమోహన్‌శెట్టి, ఇరిగేషన్ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, జిల్లా పంచాయితీ అధికారి కె శ్రీదేవి, మైన్స్ డీడీ చంద్రశేఖరరావు, భూగర్భ జల వనరుల శాఖ డీడీ వందనం తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి యార్డులో ఉచిత భోజనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు మిర్చి యార్డులో సోమవారం నుంచి రైతులకు ఉచితంగా అల్పాహారం,భోజనం అందిస్తున్నట్టు చైర్మన్ నిమ్మకాయల రాజ్‌నారాయణ తెలిపారు. ఉచిత భోజనాన్ని వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి ప్రారంభిస్తారని శనివారం ఆయన మీడియాకు తెలిపారు. వైద్యశాలను మంత్రి విడదల రజనీ, యార్డులో విద్యుద్దీకరణ టవర్ లైట్స్‌ను ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, మినరల్ వాటర్ కేంద్రాలను మంత్రి అంబటిరాంబాబు, మేయర్ కావటి మనోహర్ నాయుడు ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం రైతులతో మంత్రులు, ప్రజా ప్రతినిధులు సమావేశం అవుతారని చెప్పారు.

మత్తు పదార్ధాలపై అవగాహన

ప్రజాశక్తి-తాడేపల్లి

నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో అమరావతి కరకట్టపై గల చిగురు ఆశ్రమంలో డాన్‌బాస్కో సలేషియన్ యూత్ సభ్యులకు మత్తు పదార్ధాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ శేఖర్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు మద్యపానం, ధూమపానం, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ అలవాట్లు వల్ల ఏకాగ్రత కోల్పోయి మానసికంగా కుంగిపోతారని చెప్పారు. డిఅడిషన్ చికిత్స ద్వారా వీరిని సాధారణ స్థితికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ వై.జోజి, కోఆర్డినేటర్ డి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సిలిండర్‌లపై అదనపు వసూలు తగదు

ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు కలీం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో అదనపు సొమ్ము వసూలును నియంత్రించాలని ముస్లిం యునైటెడ్ ఫ్రెండ్, ముస్లిం జెఎసి అధ్యక్షులు మహమ్మద్ కలీం కోరారు. గ్యాస్ వినియోగదారులు డెలివరీ సమయాన ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రికి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఒక్కో సిలిండర్‌కు ప్రభుత్వం నిర్ధేశించిన ధర కన్నా రూ.50 నుంచి రూ.100 అదనంగా వసూలుచేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలు గ్యాస్ సిలిండర్ భారాన్ని మోయలేక ఇబ్బందులు పడతా ఉంటే దానికి తోడు 50 నుండి 100 రూపాయలు అదనంగా వసూలు చేయడం పై ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి అక్రమ వసూలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ప్రతి వినియోగదారులకు అవగాహన కలిగించే విధంగా ప్రతి నగదు బిల్లుపై స్పష్టంగా కనబడే విధంగా అదనంగా ఎటువంటి చెల్లిం పులు చేయరాదని ముద్రించాలని, డెలివరీ సమయంలో వినియోగదారుడు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండే విధంగా వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

జాతీయ యువజన ఉత్సవాల్లో కెఎల్‌యు విద్యార్థులు

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ లో బీ సీ ఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న అనులేఖన, ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఐశ్వర్యలు జాతీయ యువజన ఉత్సవాల లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధులు గా పాల్గొని వచ్చిన సందర్భంగా సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ కే. సుబ్రహ్మణ్యం వారిని శనివారం అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జాతీయ సమైక్యత, మానసిక ఉల్లాసం, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే జాతీయ యువజనోత్సవాలలో ఈ సంవత్సరం రాష్ట్ర ప్రతినిధులు గా ఎంపిక కాబడిన పదిమందిలో తమ ఇద్దరు విద్యార్థులు ఉండడం అభినందించ వల్సిన విషయం అన్నారు. రాష్ట్ర స్థాయి లో చూపిన ప్రతిభ ఆధారంగా వీరి ఎంపిక జరిగినట్లు తెలిపారు. వర్శిటీ వైస్ ఛాన్సులర్ డాక్టర్ జి పార్థసారథి వర్మ ప్రో వైస్ ఛాన్సర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్ డాక్టర్ ఎన్ వెంకట్రామ్ రిజిస్టర్ డాక్టర్ కే సుబ్బారావు, ఎంహెచ్ ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, బి సీ ఏ విభాగ అధిపతి కష్ణ మోహన్, కిరణ్ బాబు తదితరులు విద్యార్థినులను అభినందించారు.

చట్టాని తమ చేతుల్లోకి తీసుకునే అధికారం పోలీసులకు లేదు

ప్రజాశక్తి-తాడేపల్లి : చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే అధికారం పోలీసులకు లేదని కాపు జెఎసి రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ తెలిపారు. ఇటీవల తాడేపల్లి పోలీసులు ఉండవల్లికి చెందిన సాయి అనే యువకుడిని చిన్నపాటి ఘర్షణను ఆసరా చేసుకుని థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. శనివారం ఉండవల్లిలో బాధితుడిని పరామర్శించి మీడియాతో మాట్లాడారు. గతంలో ఏ కేసులు లేని విద్యావంతుడైన యువకుడిని స్టేషన్‌లో నిర్బంధించి అన్యాయంగా చిత్రహింసలు పాలు చేయడాన్ని ఖండించారు. బాధితుడికి తాము అండగా ఉంటామని హామీనిచ్చారు. కార్యక్రమంలో సినీ నిర్మాత ఎం.రాందాసు, జెఎసి నాయకులు బి.శంకర్, పి.సాంబశివరావు, ప్రసాద్, నాగభూషణం, జె.రాజేష్ పాల్గొన్నారు.

వేదోపనిషత్ పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి తెనాలి

స్థానిక కొత్తపేట రామకష్ణ కవి కళాక్షేత్రంలో శనివారం రాత్రి ప్రముఖ రచయిత, ఫిలాసఫర్ తాళ్లూరి శివరామకష్ణ రచించిన వేదోపనిషత్ గీతలు(ప్రస్థాన త్రయం) పై అవగాహన సదస్సు, సమీక్ష నిర్వహించారు. మహర్షి వ్యాసపీఠం వేదాలయం ఆధ్వర్యంలో తాళ్లూరి శివరామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో సుప్రీం కోర్డు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సదస్సులో అనాటమీ ఆఫ్ యోగ, వేద గీత, మహర్షి దయానందుని సందేశంపై జస్టిస్ చలమేశ్వర్ మాట్లాడారు. ఆయనతోపాటు చల్ల ఫౌండేషన్ కార్యదర్శి శశల తాళ్లూరి, నాసా సైంటిస్ట్ డాక్టర్ చందు సాంబశివరావు, ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ మేడసాని మోహన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా జస్టిస్ చలమేశ్వర్ ను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, మొవ్వ సత్యనారాయణ, మహాత్మా గాంధీ సేవా శాంతి ఆశ్రమం నిర్వాహకులు వజ్రాల రామలింగాచారి తదితరులు పాల్గొన్నారు.

కోదండ రామిరెడ్డి దంపతులను సత్కరిస్తున్న ప్రభాకరరెడ్డి

కోదండరామిరెడ్డి దంపతులకు సన్మానం

ప్రజాశక్తి-తాడేపల్లి

ప్రముఖ సినీ దర్శకులు కోదండ రామిరెడ్డి దంపతులను శనివారం ఘనంగా సన్మానించారు. తాడేపల్లికి చెందిన దుర్గగుడి ప్రత్యేక ఆహ్వానితులు జక్కిరెడ్డి ప్రభాకరరెడ్డి దుర్గగుడిలో వారిని ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రమాదానికి గురైన ఆటో, గాయాలపాలైన సానికొమ్ము బంగారమ్మ

మిర్చి కూలీలకు గాయాలు

తాడువాయి గ్రామ సమీపంలో ఆటో బోల్తా

ప్రజాశక్తి-అచ్చంపేట

ఆటో బోల్తా కొట్టి, చెరుకుంపాలెం గ్రామానికి చెందిన మిర్చి కూలీలకు గాయాల పాలైన సంఘటన శనివారం తాడువాయి గ్రామ సమీపంలో ప్రధాన రహదారిలో చోటుచేసుకుంది వివరాలు ఎలా ఉన్నాయి పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం చెరుకుంపాలెం గ్రామానికి చెందిన మిర్చి కూలీలు 22 మంది తాడువాయి సమీపంలోని సంద్ర తండా మిరప కోత పనులకు చెరుకుపాలెం నుండి టాటా ఏసీ వాహనం ఎక్కి ఉదయాన్నే బయలుదేరారు. ఈ క్రమంలో వాహనానికి బ్రేక్ ఫెయిల్ అవ్వటంతో రోడ్డు వెంపటి ఉండ మట్టి కుప్ప వైపు ఎక్కి ఆటో బోల్తా కొట్టింది ఈ ఘటనలో కూలీలకు స్వల్ప గాయాలయ్యాయి సానికొమ్ము బంగారమ్మ, శివ లీల, ప్రకాష్, కష్ణవేణి లకు కాళ్ళకి, చేతులకు బలమైన గాయాలు కావడంతో సత్తనపల్లి వైద్యశాలకు తరలించారు ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వికలాంగుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వికలాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏమైనా సమస్యలు ఉంటే తన దష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. శనివారం పల్నాడు జిల్లా విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసో సియేషన్ ఆధ్వర్యంలో అంధుల లిపి ప్రదాత, బ్రెయిలీ లిపి సష్టికర్త సర్ లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి వేడుకల మాసో త్సవంలో భాగంగా శనివారం స్థానిక నరసరావుపేట మున్సిపల్ అతిథిగృహం పక్కన గల అంథుల పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సంఘ రాష్ట్ర అధ్య క్షులు గొర్రెపాటి రవీంద్ర బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ విక ాలాంగులకు అందుబాటులో ఉంటానని, వారి సమ స్యలను తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. వచ్చే నెల 3 న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నరసరావుపేటలోని కలెక్టర్ కార్యా లయంలో వికలాంగులు, అంధులకు సంబంధించి వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమం చేపట్ట నున్నట్లు చెప్పారు అనంతరం విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రూపొందించిన ప్రభుత్వ ఉత్తర్వుల కరదీపికను అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బహూకరించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు కె.సుబ్బారావు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి వై నరసింహారావు, సంఘ కోశాధికారి బాబుల్ రెడ్డి, సంఘ సలహాదారు శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ విభిన్న ప్రతిభావంతుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి సువార్త, విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు వీరభద్రరావు, కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి జమలయ్య పాల్గొన్నారు.

అంధులతో పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్. శివశంకర్

200 లీటర్ల నాటు సారా స్వాధీనం

ప్రజాశక్తి-ఈపూరు : మండలంలోని ఇనిమెళ్ళ గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతం కుందేలు బోడు వద్ద నాటు సారా స్థావరంపై ఎస్సై మహమ్మద్ ఫిరోజ్ సిబ్బందితో కలిసి శనివారం దాడులు చేశారు. ఈ దాడులలో సారా స్థావరం వద్ద నకరికల్లు మండలం చేజర్లకి చెందిన అంబటి నాగేశ్వరరావు, తురకా నాగమణిలను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 200 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. సారా తయారీకి సిద్ధంగా ఉంచిన వెయ్యి లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఇద్దరిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి నట్లు ఎస్సై తెలి పారు.

నాటు సారా స్థావరాన్ని ధ్వంసం చేస్తున్న ఎస్ఐ ఫిరోజ్

ఉచిత పశువైద్య శిబిరం

ప్రజాశక్తి-రొంపిచర్ల: స్థానిక పడమటి పాలెంలో దాసరి పాలెం పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం పరిధిలో సంగం డెయిరీ ఆధ్వ ర్యంలో శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సంగం డెయిరీ పశు వైద్యులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ చైతన్య లు పాల్గొని గేదెలకు వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 50 గేదెలకు చూడి పరీక్షలు, గాలికుంటు వ్యాధి నివారణ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

పొలం డాక్యుమెంట్ పోయినది

గుంటూరు జిల్లా, గుంటూరు రూరల్ మండలం లాం, జొన్నలగడ్డ గ్రామానికి చెందిన కటికల నాగిరెడ్డి తండ్రి/వీరారెడ్డి, కటికల సామ్రాజ్యం వయస్సు (70) భర్త నాగిరెడ్డిలకు చెందిన 1.00 ఎకరం విస్తీర్ణం వ్యవసాయ భూమికి సంబంధించినఉమ్మడి డాక్యుమెంట్ నెంబర్ 1618/1981 పోయినది. తాడికొండ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 434 వ్యవసాయ భూమికి సంబంధించిన డాక్యుమెంట్. ది. 10/12/2023 న తాడికొండ రిజిస్టర్ ఆఫీస్ నుంచి గుంటూరుకు ఆటోలో వెళుతుండగా మార్గ మధ్యలో పడిపోయింది. దొరికినవారు వాటిని దుర్వినియోగం చేయకుండా క్రింది అడ్రస్ లో సంప్రదించగలరు.

కటికల నాగ దినేష్ రెడ్డి లాం,
జొన్నలగడ్డ, గుంటూరు రూరల్ మండలం.
సెల్:6302332656

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE, NARASARAOPET
I.P. 01/2024

Between :
Avuturi Brahma Reddy ... Petitioner
Vs
1. Avuturi Malla Reddy
2. Gopavarapu Venkata Narayana Reddy
3. Gopavarapu Siva Kumari
4. Rekkala Ramireddy
5. Rekkala Konda Reddy
6. Rekkala Venkateswara Reddy
7. Moole Koti Veera Reddy
8. Moole Venkata Reddy
9. Puli Bhagyamma
10. Kathi Venkatanjaneyulu
11. Bapathu Satyanarayana Reddy
12. Chinthapalli Chandraiah
13. Kathi Mallikarjuna Rao
14. Gopu Venkata Reddy
15. Madduri Koti Veera Reddy
16. Adusumalli Koti Veeraiah
17. Mamidi Padma
18. Kanumuri Sambasiva Rao
19. Vanipenta Chenna Reddy
20. Kanumuri Rajendra
21. Cheemala Perreddy
22. Cheemala Subba Reddy
23. Cheemala Obul Reddy
24. Marrivemula Amaraiah
25. chejerla Subba Rao
26. Yerraguti Chenna Reddy
27. Karne Venkateswara Reddy
28. Lakshmisetty Nageswara Rao
29. Kolli Saida Rao
30. Duggireddy Malakonda Reddy
31. Tiruveedhula Srinivasa Rao
32. Vanipenta Krishna Reddy
33. Dasarapalli Chenna Reddy
34. Avuturi Lakshmi Reddy
35. Nallabothula Kistaiah
36. Vanipenta Ankamma

.... Respondents

పై నెంబరు ఇ.పి. దావాలో పిటీషనర్ ఇందలి రెస్పాండెంట్స్‌పై ఇ.పి. దాఖలు చేసి సదరు పిటీషనర్‌ను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరియున్నాడు. సదరు ఇ.పి.లో చూపబడిన రెస్పాండెంట్స్ కానీ, ఇంకా ఇతరులకు ఎవరికైనా ఇ.పి. దావా విషయం తెలిసి ఎటువంటి ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టువారి ఎదుట ది. 01-02-2024 తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు (రెస్పాండెంట్లు) గానీ, మీ న్యాయవాది గాని హాజరు కాబడి మీ ఆక్షేపణలను తెలియపరచు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 01-02-2024
ఉదయం 10-30 గం.లకు
నరసరావుపేట.

సిందుకూరి శ్రీనివాసరావు,
ఎస్‌కె.అఫిజున్నీసా
ఎం.శ్రీనివాసరావు,
అడ్వకేట్స్, నరసరావుపేట.

GENERAL NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE:: BAPATLA
S.O.P.No: 07/ 2024

Between:
Chebrolu Sujatha, W/o.Chebrolu Veeraiah, D/o.late Kolagani Sambaiah, R/o.Door No:11-7-10, Ambedkar Nagar, Nidubrolu, Ponnur Town, Guntur Dist. ...Petitioner
And
Nil . ....Respondents

పై నెంబరు S.O.P లోని పిటీషనరు ,తన అన్న అయిన కొలగాని శ్రీనివాస రావు గారు, కృష్ణాజిల్లా, విజయవాడ, ఎ.పి.లేబర్ డిపార్ట్‌మెంటు, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయము నందు చౌకీదారుగా పని చేస్తూ మరణించినందున అతని యొక్క డెత్ బెనిఫిట్స్ వగైరాలను పొందుటకు వారసత్వ సర్టిఫికెట్ కోరకు పై తెలిపిన S.O.P పిటీషనును దాఖలు చేయగా శ్రీకోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తము ది:14-03-2024కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున అనగా ది 14-03-2024 న ఉ. గం.10-30ని.లకు ఎవరికైన ఆక్షేపణలు ఉన్నవారు పై కోర్టు వారి యెదుట స్వయంగా గాని లేదా వారి వకీలు గారి ద్వారా గాని హజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకోనగలరు.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:14-03-2024

బొనిగల రాజారావు,
పిటీషనరు తరపు అడ్వకేట్,
పొన్నూరు, గుంటూరు జిల్లా.
సెల్: 9866190065

ప్రకటన
మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
ఇ.పి. నెం. 12/2021 ఇన్ ఓ.యస్. 50/2021

బిట్వీన్
కొత్త శ్యామ్‌సుందరరావు .... D.H.R.
మరియు
యక్కల పద్మావతి మరియు ఇరువురు ... J.D.R.
టు,
1. యక్కల పద్మావతి, W/o. లేటు సీతారామయ్య
2. యక్కల సాయిపవన్, S/o. లేటు సీతారామయ్య
3. యక్కల లక్ష్మీస్రవంతి, D/o. లేటు సీతారామయ్య
C/o. కాసుల మల్లయ్య, 1, 2, 3 కాపురం : ఓబులేశునిపల్లి, దుర్గి మండలం.

పై నెంబరులోని డిహెచ్ఆర్ మీ పై దావా దాఖలు చేసి డిక్రీ పొందిన దర్మిలా మీపై పై నెంబరు అమలు దాఖలా మీకు 2-3 పర్యాయములు కోర్టు ద్వారా మరియు పోస్టు ద్వారా నోటీసులు పంపిచినను మీరు ఉద్దేశపూర్వకంగా నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేసినందున యీ ప్రకటన ద్వారా మీకు తెలియ చేయమనగా ది.05-02-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేని యెడల మీ పరోక్షంగా తీర్మానించగలరని తెలుసుకో గలరు.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

M/s Vanama Venkata Subba Rao
Muppuru Anantha Lakshmi
డిహెచ్ఆర్ తరపు న్యాయవాదులు,
సెల్ : 9866239453

నోటీసు
మహారాజ శ్రీ తెనాలి అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP No:24/2020 in OS No:98/2011

బిట్వీన్:
దేశబోయిన శివశంకర్ ..... డి.హెచ్.ఆర్.
మరియు
పాదర్తి ప్రసాద రావు .... జె.డి.ఆర్.
టు,
పాదర్తి ప్రసాద రావు, తండ్రి కోటేశ్వరరావు, ఈమని గ్రామము, దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు ఇ.పిలో జె.డి.ఆర్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:31-01-2024 న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియపర్చుడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:31-01-2024

పరిశా రవీంద్ర బాబు,
డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్,
తెనాలి, గుంటూరుజిల్లా. సెల్ : 9848356442

మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 211/2023

బిట్వీన్
పర్చూరి శైలజ .... వాది
మరియు
పోట్ల సతీష్, తండ్రి : వెంకటేశ్వరరావు, వయస్సు 35 సం॥లు, వీరాపురం గ్రామం, పిడుగురాళ్ళ మండలం, పల్నాడుజిల్లా. .... ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టువారు సమన్లు పంపినను మీరు తీసుకోనందువలన ఈ పత్రికాముఖంగా మీకు సమన్లు పంపించటమైనది. కావున ది. 02-02-2024న ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరు కాగలరని తెలియపరచడమైనది. లేనిపక్షంలో పై దావాను మీకు పరోక్షంగా తీర్మానం చేయబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 02-02-2024

కొప్పుల రామిరెడ్డి,
వాది తరపు అడ్వకేట్,
ఫోన్ : 9985910088

ప్రకటన
మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఇ.పి. 21/2023 ఓ.యస్. నెం. 20/2020

బిట్వీన్ :
మోటమర్రి కృష్ణమూర్తి ... వాది / డిహెచ్ఆర్
మరియు
కొనకండ్ల కాశీరామారావు ... ప్రతివాది / జెడిఆర్
జెడిఆర్ :
కొనకండ్ల కాశీ రామారావు, తండ్రి : పూర్ణచంద్రరావు, డోర్‌నెం. 15-71, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

పై నెంబరు అమలు పిటీషన్‌ను ఓ.యస్. నెం. 20/2020లో పై కోర్టువారు జారీ చేసిన డిక్రీ బాకీకి వసూలు చేసుకొన గలందులకు పై కోర్టులో పిటీషనర్ మీపై దాఖలు చేసియున్నారు. సదరు అమలు పిటీషన్‌పై మీకు ఏమైనా అభ్యంతరాలు వున్న యెడల మీరు స్వయంగా గానీ, లేక మీ తరపున న్యాయవాది ద్వారా గానీ ది. 13-02-2024న ఉదయం 10-30 గం.లకుర పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు / అభ్యంతరాలు తెలియపర్చుకొన వలసినది. లేనియెడల మీకు పరోక్షంగా పై కోర్టువారు పై నెంబరు అమలు పిటీషన్‌ను తీర్మానించగలరని పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు మీకు తెలియపర్చుడమైనది.

ఇట్లు
ఆర్.సాంబశివరావు,
అడ్వకేట్, పిడుగురాళ్ళ.
సెల్ : 94404 38199

ప్రకటన
మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం.416/2021 ఇన్ ఓ.యస్. నెం.140/2020

బిట్వీన్ :
కొత్త రామా నరసింహరావు ...పిటీషనర్/వాది
మరియు
కొత్త సదాశివరావు ... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు
2వ ప్రతివాది/2వ రెస్పాండెంట్ :
ఇడుకుల రేవతి, భర్త : అనిల్, డోర్ నెం. 8-364, ఆంధ్రాబ్యాంక్ ఎదురు బజార్, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది కొత్త సదాశివరావు, తండ్రి : రామకోటయ్య మరణించినందున వారికి వారసులుగా మిమ్మల్ని కూడా దావాలో ప్రతివాదులుగా చేర్చుమని కోరుచూ వాది పై నెంబరు పిటీషన్ దాఖలు చేసినందున సదరు పిటీషన్‌పై మీకు ఏమైనా అభ్యంతరములు వున్న యెడల మీరు స్వయంగా గానీ, లేక న్యాయవాది గారి ద్వారా గానీ ది. 30-1-2024న ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో హాజరై పై నెంబరు పిటీషన్‌లో మీకు గల అభ్యంతరములు తెలియజేసుకొన వలెను. లేనియెడల మీకు పరోక్షంగా పై నెంబరు **ఐ.ఎ. నెం.416/2021**లో కోర్టువారు తగిన నిర్ణయం తీసుకొన గలరని పై కోర్టువారు మీకు తెలియజేయమన్నందున తెలియపరచడమైనది.

ఇట్లు
ఆర్.సాంబశివరావు,
అడ్వకేట్, పిడుగురాళ్ళ.
సెల్ : 94404 38199

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో...
O.S. No. 282/2012

షేక్ సలీం. ...వాది
మరియు
మేకల షేక్ బడేమియా వగైరాలు. ...ప్రతివాదులు.
To,
D14) షేక్ ఫయాజ్ S/o ఇబ్రహీం D.No:34 - 189/2, పురుషోత్తపట్నం, చిలకలూరిపేట-522616.

పై నెంబర్ దావాలో పై కోర్టు వారి నుండి మీకు సమన్లు జారీ చేయించగా మీరు నోటీసులు తీసుకొని కారణంగా ఈ పేపర్ ప్రకటన ద్వారా మీ యొక్క నోటీసు నిమిత్తం ది. 5-02-2024 వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.

కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం

వాయిదా. 5-02-2024.

ఇట్లు.
బి.అనిల్ కుమార్,
న్యాయవాది, నరసరావుపేట.

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో...
IP. NO 88/2023

కొలుగాని శ్రీనివాసరావు ...పిటిషనర్
ఎదిరి
శీలం పున్నయ్య వగైరాలు. ..రెస్పాండెంట్స్
జనరల్ నోటీసు

To,
R1) శీలం పున్నయ్య S/o కోటయ్య, నాదెండ్ల గ్రామం.
R2) జవ్వాజి సురేష్ S/o వెంకటేశ్వర్లు నరసరావుపేట పట్టణం.
R3) కోవూరి వెంకటేశ్వర్లు S/o వెంకటేశ్వర్లు నరసరావుపేట పట్టణం.
R4) చింతా శివరామకృష్ణ S/o కోటేశ్వరరావు నరసరావుపేట పట్టణం.
R5) షేక్ కాలేషావళి S/o సైదా, నరసరావుపేట పట్టణం.
R6) చిల్లర భాను ప్రకాష్ S/o బలరామకృష్ణ నరసరావుపేట పట్టణం.
R7) ఐలా వికాస్ S/o వెంకటేశ్వర్లు, నరసరావుపేట పట్టణం.
R8) గొట్టిపాటి చౌదరి బాబు S/o వెంకటేశ్వర్లు నరసరావుపేట పట్టణం.
R9) దాసరి శ్రీనివాసరావు S/o అంజయ్య, కొండపల్లి గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం.

ఇందుమూలంగా అందరికీ తెలియజేయునది ఏమనగా పై నెంబర్ పిటిషనర్ ను ఇన్సాల్వెంట్గా తీర్మానం చేయవలసినదిగా పిటిషన్ కోర్టులో దాఖలు చేసి ఉన్నారు. కావున ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట ది. 26-02-2024 న ఉదయం 10:30కు హాజరై అభ్యంతరములు తెలుపు కోగలరు. లేనియెడల పైవాజ్యము చట్ట ప్రకారంగా తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 26-2-2024

ఇట్లు
జి.వి.సుబ్రహ్మణ్యం,
పిటిషనర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట.

మాట్లాడుతున్న డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు

31న గ్రూప్-1,2 పోటీపరీక్షలపై అవగాహన

ప్రజాశక్తి - నరసరావుపేట

గ్రూప్ 1,గ్రూప్ 2 పోటీ పరీ క్షలకు ఉచిత అవ గాహన సదస్సు ఈ నెల 31వ తేదీన నరస రావుపేటలోని శ్రీ హరిణి అకాడమీలో నిర్వహించ నున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు అన్నారు. అవగాహనా సదస్సులో ఉమ్మడి కృష్ణ, గుం టూరు జిల్లాల గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణ రావు పాల్గొంటారని చెప్పారు. ఈ అవకాశాన్ని నరస రావుపేట చుట్టుపక్కల ఉన్న నిరుద్యోగులు యువ కులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవ గాహన సదస్సుకు హాజరైన వారందరికీ తెలుగు అకాడమీ వారి రెండు పుస్తకాలు, మూడు మోడల్ పేపర్లు ఉచితంగా అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కోటా సాయి కుమాం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు పాల్గొన్నారు.

పశు వైద్య శాఖ లైవ్ స్టాల్ అసిస్టెంట్‌కు ప్రశంసాపత్రం

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండలంలోని చంద్రాజుపాలెంలో పశు వైద్య శాఖ లైవ్ స్టాల్ అసిస్టెంట్ తెల్లమేకల ఐతంరాజుకు ప్రశంసా పత్రం రావడంపై సర్పంచ్ బాపూజీ, పశు శాఖ ప్రెసిడెంట్ తిరుమల సైదయ్య, వైసిపి నాయకులు గాదె వెంకటరెడ్డి, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గణతంత్ర దినోత్సవం నాడు నరసరావుపేట పశు వైద్య శాఖ జెడి కాంతారావు చేతుల మీదుగా ఈ ప్రశంసాపత్రాన్ని ఐతంరాజు అందుకున్నారు.

విద్యార్థులు కొత్త ఆవిష్కరణలు రూపొందించాలి

ప్రొఫెసర్ డాక్టర్ ఆదం పాల్ పట్టేటి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ముఖ్య అతిథులను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ వైవి నారాయణ

విద్యార్థులు మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలు రూపొందించాలని తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ మౌలానా ఆజాద్ ఉర్దూ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డాక్టర్ ఆదం పాల్ పట్టేటి విద్యార్థులకు సూచించారు. మండలంలోని జొన్నలగడ్డ గ్రామ పరిధిలో గల తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం బ్ ఇన్స్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఏఐసి),వ్యవస్థాపక అభివృద్ధి (ఈడిసి) వారి ఆధ్వర్యంలో వ్యవస్థాపక వినూత్న, వృత్తి అవ కాశాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగ ఆదంపాల్ మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు సంబంధించి విధి విధానాల గురించి సోదాహరణంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులను పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేందుకు ఎటువంటి పాత్ర నిర్వహిస్తుందో వివరించారు. కార్యక్రమంలో సీనియర్ ఈడిసి కన్వీనర్ సిహెచ్ నాగేశ్వర రావు, సీనియర్ అధ్యాపకులు పిడిఆర్ మూర్తి, డాక్టర్ అనిల్, ఏఐసీ కన్వీనర్ కె సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చతుర్వేదుల సీతారామశాస్త్రి కృషి మరవలేనిది

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

పేద ప్రజలు కమ్యూనిస్టు ఉద్యమంలో భాగస్వామ్యయ్యేందుకు డాక్టర్ చతుర్వేదుల సీతారామశాస్త్రి విశేష కృషి చేశారని సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చల మయ్య అన్నారు. సీతారామశాస్త్రి 54వ వర్ధంతి కార్యక్రమం శనివారం నిర్వహించారు.

సత్తెనపల్లి తాలూకా సెంటర్‌లో ఉన్న సీతారామశాస్త్రి విగ్రహానికి సిపిఎం నాయకులు పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గద్దె చలమయ్య మాట్లాడుతూ సత్తెనపల్లి తాలూకాలో ఉన్న నాయకుల్లో సీతారామ శాస్త్రి ప్రముఖులని, ఆయన వైద్య వృత్తి చేస్తూ జండూ ఫార్మసీ ఏజెన్సీ నిర్వహించారని అన్నారు. ఇక్కడి ప్రజలకు ఉచితంగా వైద్య సేవ లందించడమే కాకుండా, చాలామంది వైద్యు లకి శిక్షణ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ రైతాంగ పోరాటానికి ఆయుధాలు సంపాదించేందుకు అచ్చంపేట పోలీస్ స్టేషన్ మీద దాడి చేసిన ఘటనలో ఆయన పాల్గొని ఆయుధాలను దాచిపెట్టే పనిని నిర్వహించారని, సత్తెనపల్లి పంచాయతి సర్పంచ్‌గా పని చేసి ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమంలో స్వతంత్ర ఉద్యమ కాలంలో పనిచేసిన ఆయన, పేద ప్రజలందరూ కమ్యూనిస్టు ఉద్యమంలో భాగమయ్యేందుకు ముఖ్యమైన పాత్ర పోషించారని, ప్రజలకు అండగా నిలి చారని అన్నారు. 1970 జనవరి 27న ఆయన హత్యకు గురయ్యారని చెప్పారు. కార్య క్రమంలో సిపిఎం పట్టణ మండల కార్యదర్శులు ధరణికోట విమల, పెండ్యాల మహేష్, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కట్ట శివ దుర్గారావు, అనుముల వీరబ్రహ్మం, గద్దె ఉమశ్రీ, పంతంగి ప్రభాకర్ ,గడ్డం సుస్లో, అనంత వెంకట్ నారాయణ, పొట్టి సూర్య ప్రకాశరావు, సీతరామ శాస్త్రి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి లో సీతారామశాస్త్రి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

వాగ్దేవి డిగ్రీ కళాశాల వార్షికోత్సవంలో కళాశాల యాజమాన్యం,అతిథులు, అధ్యాపకులు

విద్యార్థి దశ నుండే మంచి నడవడిక ఉండాలి

ప్రజాశక్తి - నరసరావుపేట

స్థానిక నరసరావుపేట, రావిపాడు రోడ్డు లోని వాగ్దేవి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో వాగ్దేవి డిగ్రీ కళాశాల 11వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ భవనం ఆంజనేయ రెడ్డి (రిటైర్డ్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎక్సమినేషన్స్) ,కపిలవాయి రాజా శంకర రావు (రిటైర్డ్ ప్రిన్సిపాల్) హాజరయ్యారు. కపిలవాయి రాజా శంకర రావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మంచి నడవడిక, స్నేహాలు, అలవాట్లు ఏర్పరుచుకోవాలని, మనం ఉండే పరిసరాలు, స్నేహితులు, వారి ప్రవర్తనను అనుసరించి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని అన్నారు. గొప్పవారి జీవిత చరిత్రలు చదవడం ద్వారా యువత ఆలోచనా విధానంలో మార్పు వస్తుందని, మంచి పౌరులుగా ఎదుగుతారని అన్నారు. ఆంజనేయ రెడ్డి మాట్లా డుతూ వాగ్దేవి డిగ్రీ కళాశాలలోని విద్యార్థులు ఎంతో క్రమశిక్షణ కలిగి ఉన్నారని, ఇక్కడ యాజమాన్యం విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలను ప్రోత్స హించడం, అలాగే వివిధ మల్టీనేషనల్ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు సాధించడం చాలా గొప్ప విషయమని అన్నారు. డిగ్రీ ప్రథమ సంవత్సరం నుండే విద్యతో పాటుగా సిటిఆర్ (క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్) శిక్షణ ఇవ్వటం ద్వారా వివిధ కంపెనీలలో ఉద్యోగాలు సాధించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. కేవలం పది సంవత్సరాలలోనే జాతీయ స్థాయిలో నాక్ అక్రిడేషన్ సాధించడం గర్వించదగ్గ విషయమని, కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు.

కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ తల్లి దండ్రులే విద్యార్థులకు నిజమైన హీరోలని, గురువులే ప్రత్యక్ష దైవం అని అన్నారు. అనంతరం సెమిస్టరు ఫలితాలలో టౌన్, యూని వర్సిటీ టాప్ మార్కులు సాధించిన విద్యార్థులకు,క్రీడలలో నేషనల్, స్టేట్ లెవెల్స్ కు ఎంపికైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కపిలవాయి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వర రావు, సూదా సురేష్ బాబు, మద్దుల కోటేశ్వరరావు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి క్రిష్ణకిషోర్ పాల్గొన్నారు.

పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీ దత్తా హాస్పిటల్ డాక్టర్లు

ప్రాణాపాయ స్థితిలోని ఏడుగురికి ప్రాణం పోసిన శ్రీ దత్త హాస్పిటల్ వైద్యులు

ప్రజాశక్తి - నరసరావుపేట

ప్రాణాపాయ స్థితిలో వచ్చిన 8 మంది పేషెంట్లకు అరుదైన వైద్య చికిత్సలు నిర్వహించి వారిలో ఏడుగురి ప్రాణాలను కాపాడారు నరసరావుపేటకు చెందిన శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు. వీటికి సంబంధించిన వివరాలను హాస్పిటల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్ శనివారం పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. రాజుపాలెంకి చెందిన నరసింహారావు, రొంపిచర్లకి చెందిన కోటా శ్రీనివాసరావు, దర్శికి చెందిన జి.కష్ణ , అడవిపాలెంకి చెందిన అవినాష్, రాయవరానికి చెందిన నరసింహ నాయక్ లు క్లిష్టపరమైన గుండె సమస్యలతో, దాదాపు కార్డియాక్ అరెస్టుతో, షేక్ రంజాన్ బి అను పేషెంట్ రక్తనాళాలు మూసుకుపోయిన స్థితిలో ,మరో పేషెంట్ ఇటీవల తమ హాస్పిటల్ కి వచ్చినట్లు చెప్పారు. వీరికి క్రిటికల్ ఎల్ఎంసిఎ స్టెంటింగ్,త్రంబోలైజేషన్ తదితర అధునాతన పద్ధతుల ద్వారా వీరందరినీ ప్రాణాపాయం నుండి కాపాడటం జరిగిందన్నారు. ఇందుకు తమ హాస్పిటల్ వైద్య బృందం, టెక్నీషియన్లు కూడా చాలా శ్రమించారని, వీరికి అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు. కోవిడ్ తర్వాత ప్రస్తుతం యువకుల్లో కూడా గుండెపోటు మరణాలు ఎక్కువైనట్లు చెప్పారు. గుండెకు సంబంధించిన సమస్యలు వచ్చినప్పుడు వెంటనే గుండె వైద్యు లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వరి, డాక్టర్ ఎస్. వేణు గోపాలరావు, డాక్టర్ అన్నా మణికంఠ సురేష్, డాక్టర్ పి. మహేశ్వర రావు, డాక్టర్ ఎస్ కె ముస్తాక్ రసూల్, టెక్నీషియన్లు పాల్గొన్నారు.

లక్ష్మీకాంతమ్మకు సిపిఎం నివాళి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

యడ్లపాడు మండల సిపిఎం కార్యదర్శి తోకల కోటేశ్వరరావు సతీమణి లక్ష్మీ కాంతమ్మ (69) శుక్ర వారం గుండపోటుతో మరణించిన సంగతి తెలిసిందే. శనివారం ఉదయం ఆమె అంత్యక్రియలు జరిగాయి. యడ్లపాడు మండలం లింగారావు పాలెంలోని స్వగృహంలో ఆమె భౌతికకాయాన్ని లక్ష్మీకాంతమ్మ కుటుంబసభ్యులను ఎమ్మెల్సీ మర్రిరాజశేఖర్, సిపిఎం నాయకులు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. పల్నాడు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారు నివాళుర్పించి, ఆమె కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐద్వా మహిళ కార్యక్రమాల్లో ఆమె చురుగ్గా పాల్గొనే వారని అన్నారు. ఆమె లేని లోటు పార్టీకి తీరని లోటన్నారు. ఆమె చితికి కుమారులు మధు, నారాయణరావులు నిప్పంటించారు. ఆమె అంతిమ యాత్రలో సిపి ఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ కుమార్, కార్యదర్శి వర్గ సభ్యులు వై.రాధాకృష్ణ , సీనియర్ నాయకులు పోపూరి సుబ్బారావు, బొల్లు శంకరరావు, చిలకలూరి పేట పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు,సాతులూరి బాబు,టి ప్రతాప్ రెడ్డి, ఎ.వి.శివయ్య, పెదనందిపాడు మండల కార్య దర్శి డి. రమేష్, రామారావు, సిపిఎం కార్యకర్తలు, ఐద్వా మహిళలు, పలు రాజకీయపార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విస్సార్ కళాశాల రోడ్డులో జలమయమైన రోడ్డు

పైప్‌లైన్ లీకేజి చిత్రం

రక్షిత మంచినీటికి రక్షణ ఏదీ?

- నిత్యం లీకులతో తాగునీరు కల్తీ

- రోడ్డుపై మడుగులు కడుతున్నా పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలో రక్షిత మంచినీరు నిత్యం కలుషితమౌతూనే ఉంది. ఎక్కడ పడితే అక్కడ పైపుల లీకేజి నిత్యకృత్యంగా మారింది. మంచినీటికి మురుగునీరు తోడు కావటంతో తాగునీటికి రక్షణ కరువైంది. పట్టణ ప్రజలకు శుద్ధ జలాన్ని అందించాల్సిన అధికారలు పైప్ లైన్ లీకేజిలపై తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

పట్టణంలో దాదాపు రెండు లక్షల జనాభా ఉన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, భవిష్యత్‌లోనూ తాగునీటికి కొరత లేకుండా చూసేందుకు దాదాపు రూ.100 కోట్ల నిధులతో రక్షిత మంచినీటి పథకాన్ని తెచ్చారు. 2004లో తెనాలి ఎంపిగా గెలుపొందిన బాలశౌరి అప్పటి శాసనసభ్యులు నాదెండ్ల మనోహర్ సహకారంతో ఈ పథకానికి నిధులు తెప్పించారు. కృష్ణా నది నుంచి ప్రత్యేకంగా పైప్ లైన్ ఏర్పాటు చేసి తెనాలికి తాగునీటిని తరలించారు. అయితే పథకం దశలవారీగా పూర్తయ్యేందుకు దాదాపుగా 10ఏళ్ళు పట్టిందనటంలో ఏమాత్రం సందేహం లేదు. పట్టణమంతా పైప్‌లైన్ ఏర్పాటు చేసి, తాగునీటిని అందుబాటులోకి తెచ్చారు. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకూ పట్టణంలో ఏదో ఒక మూల పైపు లైన్ల లీకేజి సర్వ సాధారణమైంది. దీనిని అరికట్టడంతో శాశ్వత పరిష్కారం దిశగా అధికారలు అడుగులు వేయటం లేదన్నది తరచుగా ఎదురౌతున్న లీకేజి సమస్య ద్వారా స్పష్టమౌతూనే ఉంది. పైపు లైన్ల లీకేజితో త్రాగు నీరు కలుషితమౌతుందన్న ఆందోళన ప్రజలను కలచి వేస్తోంది. తాజాగా వాటర్ స్టోరేజ్ ట్యాంకుకు అత్యంత సమీపంలో అంటే విస్సార్ కళాశాల నుంచి ఐతానగర్ వెళ్లే రోడ్డులో శనివారం పైప్ లైన్ లీకైంది. దీంతో రోడ్డంతా జలమయమైంది. సైడు డ్రెయిన్లు కూడా నింది పోయాయి. ఇదే రోడ్డులో కళాశాల గేటుకు సమీపంలో ఉంచి పైప్‌లైన్ జాయింట్‌పై ఉంచిన రేకు మూత కూడా అంతం మాత్రంగా ఉంది. తుప్పు పట్టి ఉంది. దానిపై వాహనాలు స్వారీ చేయటంతో ఎప్పుడో ఓ సారి పగిలిపోయే ప్రమాదం పొంచి ఉంది. ఈ జాయంట్‌లోకి లీకైన మంచినీరు, మురుగునీరు చేరుతోంది. గతంలో ఈ ప్రాంతంలో అనేక సార్లు ఇలా నీరు లీకవటం, దీనిపై అధికారులకు పిర్యాదు చేయటం, తాపీగా తాత్కాలిక మరమ్మతులు చేయటమే తప్ప శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులకు అధికారులు చొరవ చూపటంలేదు. దీంతో తాగునీటిపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై సర్వత్రా విమర్శలు వినవస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు తక్షణ చర్యలు తీసుకుని, నీరు కలుషితం కాకుండా లీకులను శాశ్వత ప్రాతిపదికన అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పట్టణ టూటౌన్ సిఐగా సుధాకర్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-తెనాలి

పట్టణ టూటౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎ.సుధాకర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈనెల 21న గుంటూరు రేంజ్ ఐజి పాల్‌రాజ్ ఉత్తర్వుల మేరకు ఇప్పటి వరకూ ఇక్కడ పనిచేసిన ఎస్ వెంకట్రావ్ గుంటూరు విఆర్‌కు వెళ్ళిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో సుధాకర్ బదిలీపై వచ్చారు. 2004 బ్యాచ్‌కు చెందిన ఆయన గతంలో నెల్లూరు జిల్లా కావలి టూటౌన్ సిఐగా పనిచేశారు. అక్కడి నుంచి గుంటూరు విఆర్‌కు వచ్చి, విఆర్ నుంచి తెనాలి టూటౌన్‌కు బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించేందుకు వచ్చిన సిఐని స్టేషన్ ఎస్‌ఐలు, సిబ్బంది స్వాగతించారు.

నేడు బాధిత పసుపు రైతుల సమావేశం

ప్రజాశక్తి-కొల్లిపర

దుగ్గిరాల కోల్డ్ స్టోరేజ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన రైతులతో ఆదివారం ఉదయం 10:30 గంటలకు దుగ్గిరాల టర్మరిక్ మర్చంట్ హాల్లో సమావేశం జరుగు తుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి తెలిపారు శనివారం మండలంలోని వల్లభాపురం, మున్నంగి, తోములూరు గ్రామాల్లో పసుపు రైతులతో సమావేశం నిర్వహించారు గత ఐదారు సంవత్సరాల నుండి ధర పెరుగు తుందని ఆశిస్తూ కోల్డ్ స్టోరేజ్‌లో పసుపు నిలవ పెట్టుకున్నారని, అగ్ని ప్రమాదం వలన పసుపు పూర్తిగా కాలిపోవడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారన్నారు. ప్రభుత్వము స్పందించి ప్రస్తుతం మార్కెట్ ధరల ప్రకారం నష్టపోయిన రైతులకు డబ్బులు చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో పసుపు రైతు సంఘం రాష్ట్ర నాయకులు న్యాయ సలహాలు ఇచ్చేందుకు ప్రముఖ న్యాయవాదులు కూడా హాజరవుతారని వివరించారు. రైతులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో రైతులు ఆలపాటి పూర్ణయ్య, లంకిరెడ్డి నాగేశ్వరరెడ్డి, అత్తట్టు వీరయ్య, సామి రెడ్డి పాల్గొన్నారు.

16న రవాణా రంగ కార్మికుల దేశవ్యాప్త సమ్మె

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన మోటారు వాహనాల సవరణ చట్టం రవాణా రంగ కార్మికులకు ఉరితాడుగా మారిందని, చట్ట సవరణ రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నన్నపనేని శివాజీ డిమాండ్ చేశారు.శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో రవాణా రంగంలో వస్తున్న మార్పులపై జిల్లా సదస్సు బి.లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ వాహన చట్ట సవరణ చేసి హిట్ అండ్ రన్ పేరుతో డ్రైవర్ పొరపాటు ఉన్నా లేకున్నా జరిగిన ప్రమాదాలకు బాధ్యత వహిస్తూ పదేళ్లపాటు జైలు, రూ.10 లక్షలు జరిమానా విధిస్తున్నారని ఇటువంటి చట్టాలు తీసుకొస్తే భవిష్యత్తులో రవాణా రంగం పూర్తిగా దివాలా తీయడంతో పాటు రవాణా రంగ కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారవుతుందన్నారు. అందుకోసం 16వ తారీఖున జరిగే సమ్మె గురించి విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు లక్షలాదిగా సంతకాలు సేకరించి ప్రమాదకరమైన చట్టాలను వివరించి ఆందోళనబాటు పట్టే విధంగా డ్రైవర్ల అందరూ కృషి చేయాలని ప్రమాద చట్టాలు రద్దు కోసం ఐక్యంగా కదలాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కె.శ్రీనివాసరావు, సాంబశివరావు, జాకోబు, వెంకట్రావు, సంగీతరావు, సులోచనరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శివాజీ

16న గ్రామీణ బంద్‌కు సిఐటియు మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న దయా రమాదేవి

దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బంద్‌కు సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తుందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి అన్నారు. పాతగుంటూరులోని సిఐటియు కార్యాలయంలో శనివారం సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ అధ్యక్షతన యూనియన్ జిల్లా విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు కార్మికవర్గం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించటం చేతగాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అణచివేత విధానాలకు పాల్పడతున్నాయని విమర్శించారు. ఇదే విధానాలు కొనసాగిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సమస్యలపై, యానిమేటర్ల సమస్యల పరిష్కారానికి జరిగే పోరాటాలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.శ్రీనివాసరావు, ఎన్.శివాజీ, ఎస్.కె.హుస్సేన్‌వలి, డి.దుర్గారావు పాల్గొన్నారు.

రేపు తాడేపల్లిలో రజక వృత్తిదారుల రాష్ట్ర సదస్సు

జయప్రదం చేయాలని నాయకుల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - తాడేపల్లి

రాష్ట్ర వ్యాప్తంగా రజకుల అభివృద్ధి -సంక్షేమానికి కేటాయించిన నిధులను రజక కార్పొరేషన్ ద్వారా ఖర్చుచేస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సామాజిక రక్షణ చట్టం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని తదితర సమస్యల పరిష్కారానికై 29న తాడేపల్లి మేక అమరారెడ్డి భవన్ ప్రజా సంఘాల కార్యాలయంలో రాష్ట్రసదస్సు నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభాపురం వెంకటేశ్వర రావు తెలిపారు. సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఉండవల్లి అపార్ట్‌మెంట్ వాచ్మెన్ కం ఇస్త్రీదారులు, ఉండవల్లి ప్రాంతంలో రజకులు నివాస ప్రాంతంలో ప్రచారం నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో ఒక్క రోజు కూడా రజక ఆత్మీయ సమావేశం నిర్వహించని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయం దగ్గరలో రజకుల ఓటు బ్యాంకును పొందడానికి జయహో బిసి, రజక గర్జన తదితర పేర్లతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తూ ప్రచారానికి పూనుకోవడం రజకులను మోసం చేయడమే అని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో విశాఖపట్నం ,ఒంగోలు తదితర ప్రాంతాలలో ప్రాంతీయ రాష్ట్ర సదస్సు లు నిర్వహించడం జరిగిందని, అంతిమంగా తాడేపల్లి లో జరుగు రాష్ట్ర సదస్సు లో రజకులను చైతన్య పరుస్తూ ఆందోళన కార్యక్రమాల నిర్వాణకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతున్నదని పేర్కొన్నారు. సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

కెఎల్‌యులో 3న యువ వ్యాపారుల సదస్సు

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న విసి తదితరులు

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో విద్యాభ్యాసం పూర్తి చేసుకుని వ్యాపార వ్యవస్థలను స్థాపించిన యువ వ్యాపార వ్యవస్థాపకుల సదస్సును ఫిబ్రవరి3న వర్శిటీ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థుల విభాగ సమాఖ్య డైరెక్టర్ డాక్టర్ కెసిహెచ్.శ్రీకావ్య శనివారం తెలిపారు. ఈ సదస్సుకు రాష్ట్ర వ్యాప్తంగా యువ వ్యాపార వ్యవస్థాపకులందరూ ఆహ్వానితులేనని అన్నారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, జాయింట్ రిజిస్ట్రార్ డాక్టర్ శేఖర్ బాబులతో కలిసి డాక్టర్ సిహెచ్.శ్రీకావ్య సదస్సు పోస్టర్‌ను విసి చాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సులర్ డాక్టర్ జి,పార్థసారధి వర్మ మాట్లాడుతూ తమ విద్యార్థులు ఉద్యోగాలు చేసే స్థాయి నుండి ఉద్యోగాలను ఇచ్చే స్థాయికి ఎదగడం తమకు గర్వకారణమన్నారు. ఫిబ్రవరి 3న వడ్డేశ్వరంలోని గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్‌లో జరుగుతున్న కెఎల్ యు పూర్వ విద్యార్థుల యువ వ్యాపార వ్యవస్థిపకుల సదస్సుకు యువ వ్యాపార వ్యవస్థాపకులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులకు వ్యాపార మెళుకువలను తెలియపరిచి, నూతన వ్యవస్థలను ఏవిధంగా ఏర్పాటు చేయాలనే వాటిపైన అవగాహన కల్పించి సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

డాక్టర్ అనూషకు సన్మానం

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో రోగులకు విశిష్ట సేవలు అందిస్తూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో అత్యధిక ఓపి సేవలందించినందుకు గాను జిల్లా కలెక్టర్ వేణుగోపాల రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పురస్కారం అందుకున్న హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ పీ అనూషను స్థానిక గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు, నాయకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సాంబశివరావు మాట్లాడుతూ ప్రజాసేవే జీవిత లక్ష్యంగా భావించి అంకితభావంతో పేదలకు సేవ చేస్తున్న డాక్టర్ అనూషను ప్రభుత్వం గుర్తించి పురస్కారంతో గౌరవించడం అభినందనీయమన్నారు. గత ఏడాదిలో హెల్త్ సెంటర్‌కు రాష్ట్రంలోనే తొలి ఎన్క్యాస్ గుర్తింపు పొందిన అర్బన్ హెల్త్ సెంటర్ గా తీసుకురావడానికి ఆమె చేసిన కృషిని ఆయన కొనియాడారు. డాక్టర్ అనూష భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని, తమ సంఘం సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో గంగ భగీరథ సగర సంక్షేమ సంఘం నాయకులు జూట్రు ఏడుకొండలు, కర్నాటి శివ సత్య నారాయణ, గండికోట రాజారావు, ముద్రబోయిన సుబ్బారావు, దుంపల నరసింహారావు, నంద్యాల గోపాలకృష్ణ, హెల్త్ సెంటర్ సూపర్వైజర్ జయలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లతో మాట్లాడుతున్న డిఎస్పీ కెవి మహేష్

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

రౌడీ షీటర్లకు డిఎస్పీ హెచ్చరిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గతంలో రౌడీ షీట్ నమోదు అయిన వారి కదలికలపై ప్రత్యేకంగా పోలీసుల నిఘా ఉంటుందని అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ కెవి మహేష్ హెచ్చరించారు. శనివారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో రౌడీ షీటర్లు క్రమ శిక్షణగా మెలగాలని అవసరమైతే పోలీసులకు ఇన్‌ఫార్మర్ గా వ్యవహరించాలని సూచించారు. క్రమ శిక్షణ, సత్ప్రవర్తనతో మెలిగే రౌడీ షీటర్లను గుర్తించి రౌడీ షీట్ ఎత్తి వేస్తామని సూచించారు. తద్వారా సమాజంలో గౌరవ ప్రదంగా జీవించే అవకాశం ఉంటుందన్నారు.

'ప్రజలు మరోసారి ఓటేసి సాహసం చేయరు'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రాష్ట్రం నుంచి వైసిపిని తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం అన్నారు. స్థానిక పండరీపురంలోని ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో పుల్లారావు మాట్లాడుతూ పోరుకి సిద్ధమని పొలికేకలు కాదు, సీఎం జగన్ తలకిందులుగా తపస్సు చేసినా రోడ్ల పై పొర్లు దండాలు పెట్టినా ప్రజలు మరోసారి ఓటేసే సాహసం చేయరన్నారు. అదే సమయంలో తెలుగుదేశం పార్టీ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరన్నారు. వై నాట్ పులివెందులే లక్ష్యంగా పని చేస్తున్నామనీ స్పష్టం చేశారు.

ఉమ్మడి మేనిఫెస్టో కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

టిడిపి జనసేన కలిసి ప్రయాణం చేయడం ద్వారా రాష్ట్రాభివద్ధి సాధ్యం అవుతుందని టిడిపి నరసరావుపేట నియోజకవర్గ బాద్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట పట్టణం వినుకొండ రోడ్డుఎన్టీఆర్ నగర్ లో శనివారం బాబు షురిటి భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతు వైసిపి పాలనంత విధ్వంసం అరాచకమని పాలన చేపట్టిన మొదటి రోజే ప్రజా వేదికను కూల్చివేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు.

అంతరపంటలతో రెండింతలు లాభాలు

ప్రజాశక్తి-అమరావతి

మండల పరిధిలోని అత్తలూరు గ్రామం లో శనివారం ప్రకతి వ్యవసాయ విధానం లో సాగు చేసిన ప్రత్తి,కంది అంతర పంటలు వేసిన పొలాలను కే అమల కుమారి డిపిఎం సందర్శించారు. నాగలక్ష్మి అనే మహిళ రైతు తనకున్న ఒక ఎకరం పొలంలో ప్రకతి వ్యవసాయ పద్ధతిలో ప్రత్తి పంట సాగును ఆమె పరిశీలించారు.

అమరావతిలో 'ఆసరా' చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించడంతో పాటు ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి పాలనకు అసలైన అర్థం చెప్పిన సిఎం వైఎస్ జగన్ అని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. స్థానిక శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్ ఆవరణలో శనివారం వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. అమరావతి మండలంలోని 1229 డ్వాక్రా గ్రూపులకు రూ.11.19 కోట్ల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెదకూరపాడు నియోజక వర్గంలో సుమారు రూ.400 కోట్లతో అభి వృద్ధి పనులు చేశామన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం అమలు చేశామన్నారు.

ధరణికోటలో ప్రారంభోత్సవాలు

మండల పరిధిలోని ధరణికోటలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు శనివారం ప్రారంభించారు. ధరణికోటలో రూ.35 లక్షలతో నిర్మించిన ముస్లిం కమ్యూనిటీ హాల్, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.35 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ.17.50 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కొండవీటి కోటేశ్వరరావు, సర్పంచ్ మాదాసు పావని రాంబాబు, ఎంపిటిసి కె. శాంతమ్మ మత్తయ్య, పంచాయతి కార్యదర్శి వెంకటాద్రి పాల్గొన్నారు.

30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

అమరావతిలో 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని, రూ.40 లక్షలతో నిర్మించిన రెండో సచివాలయం నూతన భవనాన్ని ఎమ్మెల్యే శంకరరావు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ అమరావతి ఆస్పత్రి అభివద్ధికి రూ.3.29 కోట్లు ఖర్చు చేశామన్నారు. 2019కి ముందు అమరావతి ఆస్పత్రి శిథిలావస్థలో ఉండేదన్నారు. డాక్టర్లు,మందులు లేక.. రోగులు చాలా ఇబ్బందులు పడేవా రన్నారు. ఇప్పుడు రూ.3.29 కోట్లు ఖర్చుచుపెట్టి 30 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేశామన్నారు. ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించేందుకు రూ.18 లక్షలతో ఎక్విప్ మెంట్ తెప్పించామని, వంద రకాల వైద్య పరీక్షలు నిర్వహించే అవకాశం ఉందని చెప్పారు. పల్నాడు జిల్లాకు వైద్య విభాగంలో రూ.50 కోట్ల నిధులు వస్తే.. అందులో రూ.23 కోట్లు పెదకూరపాడు నియోజకవర్గానికే తెప్పించామన్నారు. పెదకూరపాడులో రూ.8.5 కోట్లతో 30 పడకల ఆస్పత్రితో పాటు, అచ్చంపేట ఆస్పత్రికి రూ.2.5 కోట్లు, దొడ్లేరు ఆస్పత్రికి రూ.2.5 కోట్లు, చింతపల్లి ఆస్పత్రికి రూ.2.5 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో అందరికీ నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నానన్నారు. కానీ ప్రతిపక్షాలకు ఇదంతా కనిపించడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ డివి రంగారావు, హాస్పటల్ సూపరింటెండెంట్ చందూలాల్ నాయక్, పాల్గొన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

వేసవిలో గ్రామాల్లో మంచినీటి ఎద్దడిని నివారించేందుకు మంచినీటి చెరువులు నిప్పటం బోర్లు వేయటం లాంటి చర్యలు తీసుకుంటున్నా మని సత్తెనపల్లి ఎంపిపి ఎలవర్తిపాటి షేక్ జైబూన్ బీ తెలిపారు .సత్తెనపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ జైబూన్ బీ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం రెండవ విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. దీంతో పాటు ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

మాట్లాడుతున్న ఎంపీపీ జైబూన్ బీ

విజయవంతం గా జరుగు తోందని వెల్లడించారు. ఆయుష్మన్ భారత్ ఆరోగ్య శ్రీ కార్డులను కూడా ఈ-కేవైసీ ద్వారా తీసుకోవాలని సూచించారు.

ఎంపిడిఒ జివి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జల్ జీవన్ మిషన్ కార్యక్రమ పనులు మండలం లోని గ్రామాల్లో చురుగ్గా జరుగుతున్నట్లు చెప్పారు.ప్రతి ఇంటికి కుళాయి ద్వారా మంచినీటిని అందించడమే లక్ష్యంగా ఈ పనులు జరుగుతున్నట్లు చెప్పారు.

విస్తరణ అధికారి దయా సాగర్ మాట్లాడుతూ ఇంటి పన్నుల చెల్లింపులను గ్రామాల్లో ప్రజలు ఎలక్ట్రానిక్ పేమెంట్స్ ద్వారా చెల్లించే అవకాశం అందుబాటులోకి వచ్చినట్లు వెల్లడించారు. గ్రామ పంచాయతి అభివృద్ధి ప్రణాళిక అవశ్యకత గురించి వివరించారు.15 వ ఆర్థిక సంఘం నిధులను ఏ విధంగా ఉపయోగించుకోవాలో, ఏ ఏ కార్యక్రమాలకు ఎంత నిధులు కేటాయించాలో సర్పంచ్ లకు, ఎంపిటిసి సభ్యులకు, పంచాయతి కార్యదర్శులకు అవగాహన కల్పించారు.

కొనసాగుతున్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా పట్టణంలోని నిరుపేదలు, స్టూడెంట్స్ , భవన నిర్మాణ కార్మికులు, ఉద్యోగులు, యాచకులు, వివిధ పనుల నిమిత్తం గ్రామాల నుంచి వచ్చే కార్మికులకు అన్న క్యాంటీన్ సేవలు ఉపయోగపడుతున్నాయి. ప్రతిరోజూ కళ్యాణి సెంటర్లో అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు నాణ్యమైన, భోజనాలు సరఫరా చేస్తున్నారు. అన్న క్యాంటీన్ ద్వారా 642 మందికి భోజన సదుపాయం కల్పించారు. శనివారం అన్న క్యాంటీన్ వద్ద షేక్ కరీమ్, తూబాడు సుభాని ట్రైలర్ ఖాజావలి, తదితరులు సేవలు అందించారు.

సంబంధంలేనోళ్లు సచివాలయాలకు కోఆర్డినేటర్లా!

మున్సిపల్ సాధారణ సమావేశంలో ప్రతిపక్ష సభ్యులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మున్సిపల్ సాధారణ సమావేశం శనివారం నిర్దేశిత సమయానికి గంట ఆలస్యంగా ప్రారంభమై, అరగంటలో ముగిసింది. మున్సి పల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో సమావేశం ప్రారంభం కాగానే ఎ జెండాలోని అంశాలపైనే కాకుండా పలు సమస్యలపై సభ్యులు స్పందించాలని చైర్మన్ కోరారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకులు గంగా శ్రీని వాసరావు మాట్లాడుతూ ఎటువంటి అధికారం లేకుండా ఓ వ్యక్తి సచివాలయాల కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తూ అడ్మిన్ పేరుతో సచివాలయ ఉద్యో గులతో సమావేశాలు ఏర్పాటు చేయడం, అధికారుల సమావేశాల్లో పాల్గొంటున్నాడని, ఇటు వంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయం తన దృష్టికి రాలేదని, ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు సమాధాన మిచ్చారు. టిడిపి మహిళా కౌన్సిలర్లు కొత్త కుమారి, కూనల ప్రమీల, పాములపాటి శివకుమారి తదితరులు పలు సమస్యలను ప్రస్తవించారు.

వైసిపి కౌన్సిలర్ కోట్యా నాయక్ మాట్లా డుతూ తన వార్డు పరిధిలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి కావడం లేదని, వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఇందుకు మున్సిపల్ కమిషనర్ సమాధానం ఇస్తూ నిధుల కొరత వల్ల నిర్మాణ పనులు ఆలస్యమవుతున్నట్లు చెప్పారు.వైసిపి కౌన్సి లర్లు బిట్రా

రాజేంద్ర. మాధవిరెడ్డి. తదితరులు మాట్లాడుతూ కనీసం గడప గడప నిధులతో జరుగుతున్న పనులైన ఇంతవరకు ప్రారంభానికి నోచుకోలేదని, వార్డులలో ప్రజలు అడిగానా చిన్నచిన్న కల్వర్టు లు రోడ్డులు వేయ లేకపోతున్నామని అసహనం వ్యక్తం చేశారు. వైసిపికి చెందిన పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, మరి కొంతమంది కౌన్సిలర్లు తమ వార్డుల పరిధిలో అభివృద్ధి పనులు కొన సాగుతున్నా కనీసం శిలా ఫలకాలు వేయ డం లేదని ఆరోపించారు. దీనిపై మున్సి పల్ చైర్మన్ కలగజేసుకుంటూ అధికారుల తీరుపై మండిపడ్డారు. కౌన్సిల్ సభ్యు లను ఉద్దేశించి రఫాని మాట్లాడుతూ రెండు,మూడు రోజుల్లో మున్సి పాలిటీలో అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం నుంచి రూ.10 కోట్లు నిధులు అందే అవకా శం ఉందని చెప్పారు. అజెండాలోని 50 అంశాలను ఆమోదింపచేసుకున్నారు. అనంతరం సమావేశం ముగిసినట్లు ప్రకటించారు.

పారిశ్రామిక క్లస్టర్ల ఏర్పాటుకు చర్యలు : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో పరిశ్రమలను మరింతగా ప్రోత్సహించటానికి, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను మెరుగుపర్చటానికి పారిశ్రామిక కస్టర్ల ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పరిశ్రమలు, అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం కలక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఇండస్ట్రియల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ (డీఐఈపీసీ) సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక కస్టర్ల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర పభుత్వాలు రాయితీలు అందిస్తున్నందున, జిల్లాలో ప్రతిపాదించిన పరిశ్రమల క్లస్టర్ల ఏర్పాటుకు పనులు వేగవంతం చేయాలన్నారు. తెనాలిలో డాల్‌మిల్లు క్లస్టర్ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. క్లస్టర్లకు అవసరమైన భూములపై ప్రతిపాదనలు అందిస్తే వెంటనే మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చేతివత్తులు, కులవత్తులు చేసుకునే వారి వ్యాపారభివద్ధి కోసం ఐదు శాతం వడ్డీతో బ్యాంకుల ద్వారా రుణాలు అందించే పీఎం విశ్వకర్మ యోజన పథకంకు అందిన దరఖాస్తులను గ్రామాల్లో సర్పంచులు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం విశ్వకర్మ యోజన పథకంకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పరిశ్రమలకు అందిస్తున్న ప్రోత్సాహకాల దరఖాస్తులు పెండింగ్ లేకుండా అందించిన క్రమంలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల ఏర్పాటు కోసం అందించిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్దేశిత సమయంలో పారదర్శకంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సింగల్ డెస్క్ పోర్టల్‌లో వున్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతుల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఎస్‌ఎంఈలకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బ్యాంకర్లు రుణాలు మంజూరు చేసేలా లీడ్ బ్యాంక్ మేనేజరు బ్యాంకర్లతో సమన్వయం చేసుకుంటు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎంఎస్‌ఎంఈ కార్పొరేషన్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మదన మోహన్ శెట్టి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ వి.గోపికష్ణ, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎం.వి.శివకుమార్, జౌళిశాఖ ఏడీ వనజ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వాసుదేవమూర్తికి ఉత్తమ అధికారి పురస్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి చేతులు మీదుగా తెనాలి సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్ వాసుదేవ మూర్తి ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. శుక్రవారం గుంటూరులో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆయనకు ఉత్తమ అవార్డు ప్రధానం చేసినట్లు తెలిపారు. శనివారం కొల్లిపరలో జరిగిన రేషన్ డీలర్ల సమావేశంలో కొల్లిపర తహశీల్దార్ నాంచారయ్య, తెనాలి తహశీల్దార్ కె రవి బాబు, రేషన్ డీలర్లు మూర్తిని అభినందించారు.

సభలో మాట్లాడుతున్న గంజి చిరంజీవి

మహిళలకు 'ఆసరా' 4వ విడత పంపిణీ

ప్రజాశక్తి దుగ్గిరాల

పేదవారి జీవితాల్లో మార్పు తెచ్చే విధంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అన్నారు. స్థానిక యార్డులో శనివారం ఎంపీడీవో డి వీరయ్య అధ్యక్షతన జరిగిన వైయస్సార్ ఆసరా నాలుగో విడత సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు .నాలుగో విడత మండలంలో 14 కోట్ల 31 లక్షలు అందించారన్నారు ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మండలంలో 57 కోట్ల 27 లక్షలు డ్వాక్రా మహిళల ఖాతాలో జమ చేశారన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ గంజి చిరంజీవి మాట్లాడుతూ జగన్ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ వారికి ఇబ్బంది లేకుండా పథకాలు అమలు చేశారన్నారు. అనంతరం మండలంలోని 1302 డ్వాక్రా గ్రూపులకు రూ. 14 కోట్ల 31 లక్షల చెక్కును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ దానబోయిన సంతోష రూప వాణి, జెడ్పిటిసి మేకతోటి అరుణ, యార్డు చైర్మన్ షేక్ బాజీ, బీసీ సెల్ అధ్యక్షుడు దానబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

2,3 వార్డుల్లో గంజి చిరంజీవి పర్యటన

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గంజి చిరంజీవి "గుడ్ మార్నింగ్ మంగళగిరి కార్యక్రమం శనివారం మంగళగిరి పట్టణం 2,3వ వార్డులో పర్యటించారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారం కొరకు అధికారులకు ఆదేశాలు చేశారు. కార్యక్రమంలో మంగళగిరి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మునగాల భాగ్య లక్ష్మి, మంగళగిరి పట్టణ వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, తోట శ్రీనివాసరావు, రంగిశెట్టి పెద్దబ్బాయి, మల్లవరపు సుధారాణి, గుంటి రాజ్య లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానంలో జిల్లా జడ్జి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి పొన్నూరు రూరల్ :స్థానిక సహస్ర లింగేశ్వర స్వామి దేవస్థానంలో జిల్లా జడ్జి నరేందర్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా మేళ తాళాలతో స్వాగతం పలికారు. ఆలయ ఈవో టి. శ్రీనివాస్ జడ్జిలను శాలువాలతో సత్కరించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఆయనతోపాటు బాపట్ల జిల్లా జడ్జి బాలాజీ, పొన్నూరు జడ్జి రమాదేవి తదితర కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

రేపు పొన్నూరులో 'రా కదలిరా'లో పాల్గొననున్న చంద్రబాబు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

జనవరి 29 వ తేదీన పొన్నూరు నియోజకవర్గంలో క్వారీవద్ద జరుగనున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "రా కదలి రా" భహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కోరారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన తెనాలి పట్టణ పార్టీ శ్రేణుల అత్యవసర సమావేశంలో ఆలపాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి టిడిపి జనసేన ఘన విజయం సాధించి తీరుతుందని అన్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్స్ బోయపాటి అరుణ, దివి అనిత, అన్నం పిన్నారావు, పెండేల వెంకట్రావు, ఖలీల్, జొన్నాదుల మహేష్, రమాదేవి, గౌసియ భేగం పాల్గొన్నారు.

తెనాలిలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆలపాటి

ప్రజాశక్తి మంగళగిరి

టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన పొన్నూరులో సోమవారం జరుగనున్న రా..కదలిరా.. భారీ బహిరంగ సభను విజయవతం చేయాలని కేశినేని శివనాథ్ (చిన్ని) పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయం లో మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి రూరల్ అధ్యక్షులు తోట పార్ధసారథి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

పారిశుధ్య కార్మికులకు నగదు అందజేస్తున్న ఎన్ఆర్ఐలు

పారిశుధ్య కార్మికులకు చేయూత

ప్రజాశక్తి పొన్నూరు రూరల్ :సాంకేతిక కారణాలు వల్ల 8 నెలలుగా జీతాలు రాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పొన్నూరు మండలం చింతలపూడి గ్రామం లోని పారిశుధ్య కార్మికులకు ఎన్నారై రావిపాటి ఉదయ్ కుమార్, చిగురుపాటి సుబ్బారావు రూ.1 లక్ష 25 వేలు ఆర్థిక సహాయాన్ని శనివారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రతకు కట్టుబడి పని చేస్తున్న కార్మికులు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆర్థిక సహాయాన్ని అందజేశామన్నారు. అత్యంత పేదరికంలో ఉండి కూడా గ్రామ పరిశుభ్రతకు పని చేస్తున్న ఇటువంటి పారిశుధ్య కార్మికులకు చేయూతను అందించడం ఎంతైనా అవసరం అన్నారు.

గుంటూరు ఛానల్ సమస్యను పరిష్కరిస్తాం : దేవినేని

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

ఎన్నికల అనంతరం వైఎస్సార్ పార్టీ జెండా పీకేయడం తప్పదని, "యుద్ధం ప్రారంభమైంది.. యుద్ధానికి మేము సిద్ధం" అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. శనివారం ప్రత్తిపాడు నియోజకవర్గం పెదనందిపాడు లో తెలుగుదేశం పార్టీ నేతలతో వారు సమావేశమయ్యారు. పొన్నూరులో జరగనున్న రా! కదలిరా! బహిరంగ సభ నేపథ్యంలో సన్నాహక కార్యక్రమంలో మాజీ మంత్రి రత్తయ్య, ప్రత్తిపాడు ఇంచార్జీ బి. రామాంజనేయులు, మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జగన్‌ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని స్పష్టం చేశారు. గుంటూరు ఛానల్ సమస్యను తాము పరిష్కరిస్తామని దేవినేని ఉమా మహేశ్వర రావు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి. జనసేన నాయకులు జంపని హను మంతరావు, శివరామకష్ణయ్య. నరేంద్ర. నాగరాజు. రామ్ గోపాల్. చెంచయ్య. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్పులు అందచేస్తున్న ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి

మహిళల విద్యతోనే దేశాభివృద్ధి

ప్రజాశక్తి-గుంటూరు

ఏ సమాజమైనా సామాజికంగా, రాజకీయంగా అభివద్ధి చెందాలంటే పురుషులతో పాటు మహిళలు కూడా విద్యావంతులు అవటం ద్వారానే సాధ్యమని ఎమ్మెల్సీ కె.కల్పలతరెడ్డి అన్నారు. అనవేమా ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక స్తంభాల గరువులో నిర్వహిస్తున్న 'ఉడుముల కోటిరత్నం, సాంబిరెడ్డి రెడ్డి బాలికల వసతిగహం' లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో దాతల సహకారంతో 50 మంది విద్యార్థినులకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున రూ.5 లక్షలు బండి సాహితీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉపకార వేతనాలను ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి చేతులమీదుగా అందచేశారు.స్కాలర్షిప్లులు అందు కుంటున్న విద్యార్థినిలు దాతల సహకారాన్ని మరువకుండా వారు అనుకున్న లక్ష్యాలను చేరుకొని తిరిగి వారు కూడా దాతలుగా మారాలని కోరారు.15 ఏళ్లుగా ట్రస్ట్ ద్వారా బాలికల హాస్టల్ నడుపుతూ వందల మందికి ఉచిత భోజన వసతి సదుపాయాలతోపాటు ఉపకార వేతనాలు అందించటం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో 31 డివిజన్ కార్పొరేటర్ ఉడుముల లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, దుంప రవీంద్రారెడ్డి, సజన, ఆవుల సాంబిరెడ్డి, హైకోర్టు న్యాయవాది మారెళ్ళ రాధా, బి. అశోక్ రెడ్డి, వసతి గహ అధ్యక్షులు యు. శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి వి.సూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుండి విద్యుత్ వినియోగదారులతో ఎపిసిపిడిసిఎల్ సమావేశాలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 2024-2025 సంవత్సరానికి వినియోగ దారుల నుండి బహిరంగ అభిప్రాయ సేకరణ జరగనున్నట్లు ఎపిసిపిడిసిఎల్ ఆపరేషన్స్ డివిజన్ తెనాలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇఇ వివి చిరంజీవి శనివారం ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సర్కిల్, డివిజన్ కార్యాలయాల్లో ఏర్పాటు చేయనున్న సమావేశంలో పాల్గొనదలచిన విద్యుత్ వినియోగ దారులు ఎపిఇఆర్సి వెబ్సైట్‌లో తమ పేర్లను ముందుగా ఆన్లైన్ ద్వారా నమోదుచేసుకుని విద్యుత్ నియంత్రణ మండలి అధికారులకు తెలియపరచాలన్నారు. ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై నియంత్రణ మొత్తానికి 2024-2025 నుండి 2028-2029 వరకు జరిగే విద్యుత్ పంపిణీ, సరఫరా అలాగే ఎస్ఎల్డిఎస్ వ్యాపారానికి సంబంధించి సమగ్ర ఆదాయ అవసరాలు, వీలింగ్ ధరలపై విశాఖపట్నం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించనున్న బహిరంగ అభిప్రాయ సేకర ణలో వినియోగదారులు నేరుగా పాల్గొనవచ్చని తెలియ జేశారు. ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ నిర్వహణలో జనవరి 29, 30, 31 వరకూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విని యోగదారులు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 01:00, సాయంత్రం రెండు గంటల నుండి 4.30 గంటల వరకు సమావేశాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

కాచి చల్లార్చిన నీటిని తాగండి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర ప్రజలు రెండ్రోజులపాట కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. నగరానికి ప్రధాన నీటి వనరు అయిన ప్రకాశం బ్యారేజికి పులిచింతల నుండి వస్తున్న నీటిలో టర్బెట్టి అధికంగా ఉందని, దీని వల్ల జిఎంసి ఫిల్టరేషన్ పాయింట్లు తగినంత నీటిని ఫిల్టర్ చేయలేకపోతున్నాయని అన్నారు. ప్రకాశం బ్యారేజిలో నీటి సాంద్రత అధికంగా మరో రెండ్రోలు ఉండే అవకాశం ఉందన్నారు. కావున నగరంలో నీటి కొరత లేకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారుల్ని ఆదేశించినట్లు చెప్పారు. ఉండవల్లి, తక్కెళ్లపాడు పంపింగ్ కేంద్రాల వద్ద వాటర్ సప్లై ఏఈ, డిఈఈలు ఆలం, క్లోరిన్ తగు పాళ్లల్లో ఉండేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఎమినిటీ కార్యదర్శులు సచివాలయం పరిధిలో త్రాగునీరు సరఫరా జరిగే సమయంలో క్లోరిన్ శాంపిల్స్ పరిశీలించాలన్నారు. ఫిల్టరేషన్ సమస్య వల్ల ఏదైనా ప్రాంతంలో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడితే సహకరించాలన్నారు.

సర్టిఫికెట్ కోర్సులో ఆర్‌విఆర్‌కు ఏఏ రేటింగ్

ప్రజాశక్తి-గుంటూరు



కళాశాలకు వచ్చిన ర్యాంకింగ్ పత్రాలు చూపిస్తున్న కళాశాల సెక్రెటరీ, ప్రిన్సిపాల్ తదితరులు

ఎన్‌పిటిఈఎల్, ఐఐటి మద్రాసు వారు నిర్వహించిన ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులలో తమ కళాశాల విద్యార్థులు కనబరిచిన ప్రతిభకు జాతీయ స్థాయిలో ఏఏ రేటింగ్‌తోపాటు, ఎన్‌పిటిఈఎల్ స్టార్స్, డొమైన్ స్కాలర్ అవార్డులు సాధించినట్లు ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. దీనికి సంబంధించిన అవార్డులను, సర్టిఫికెట్లను ఇటీవల ఐఐటి-మద్రాసులో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ఎన్‌పిటిఈఎల్ లోకల్ చాప్టర్ కన్వీనర్ డాక్టర్ ఎం.వి.పి.చంద్రశేఖర్‌రావు అందుకున్నారు. శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ వార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఉన్న అన్ని ఎన్‌పిటిఈఎల్ చాప్టర్స్‌లో తమ కళాశాల లోకల్ చాప్టర్ జాతీయ స్థాయిలో అత్యుత్తమ స్థానంలో నిలిచి, అరుదైన పురస్కారాలను అందుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఐఐటి-మద్రాస్ వారు నిర్వహించే ఎన్‌పిటిఈఎల్ ఆన్‌లైన్ కోర్సుల ద్వారా విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో జరిగే నూతన ఆవిష్కరణల ద్వారా సాంకేతిక విజ్ఞానంతో తమ నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. విద్యార్థులకు ఎన్‌పిటిఈఎల్ కోర్సులు సాంకేతిక విజ్ఞానంలో స్వయం అవగాహనలో పట్టు సాధించవచ్చని కళాశాల ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ అన్నారు. 2017 నుండి ఇప్పటి వరకూ మూడుసార్లు ఏఏ రేటింగ్ సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

3న కెఎల్‌పి స్కూల్లో స్పెల్ బీ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్లో ఫిబ్రవరి 3వ తేదీన జిల్లా స్థాయి స్పెల్ బీ పోటీలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ పోటీలకు ప్రతి పాఠశాల నుండి 8, 9, 10వ తరగతి విద్యార్థులు ఇద్దరు చొప్పున టీమ్‌గా పాల్గొనాలని, స్టేట్, సిబిఎస్‌ఈ, ఐసిఎస్‌ఈ సిలబస్ పాఠశాల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని డాక్టర్ కృష్ణప్రసాద్ ఆవిష్కరించారు. ఈ పోటీలు విద్యార్థుల్లో ఆంగ్లభాషపై అవగాహన శక్తిని, తద్వారా భాషపై పట్టుని సాధించటానికి దోహదపడతాయని తెలిపారు. ప్రిన్సిపాల్ వై.రథినీచౌదరి మాట్లాడుతూ 3వ తేదీ ఉదయం 9 గంటలకు 25 మార్కులతో రాత పరీక్ష ద్వారా స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తామని చెప్పారు. స్క్రీనింగ్‌లో అర్హత సాధించిన జట్లు ఫైనల్స్‌లో పాల్గొంటాయన్నారు. గెలుపొందిన వారికి నగదు బహుమతులు, జ్ఞాపికలు అందచేస్తామన్నారు. విద్యార్థులందరూ 8.30లోపు పాఠశాలకు చేరుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9948227362, 7013019166 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

వడ్లమూడి సభను జయప్రదం చేయండి : దేవినేని ఉమా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి పాలనలో పెరుగుతున్న ఆరాచకాలు, అకృత్యాలను ఎండగట్టేందుకు చేబ్రోలు మండలం వడ్లమూడిలో జరిగే రా కదలిరా సభకు ప్రజలుపెద్ద సంఖ్యలో హాజరు కావాలని మాజీ మంత్రి దేవినేని ఉమా కోరారు. పొన్నూరు నియోజకవర్గం వడ్లమూడిలో సోమవారం జరిగే రా కదలిరా బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరుతూ పార్టీ కార్యాలయంలో ఆయన టిడిపి నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం రానున్న రోజుల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి ఉమ్మడి మ్యానిఫెస్టోను విడుదల చేయనున్నారని తెలిపారు. 175 సీట్లు గెలుస్తామని చెప్పుకుంటున్న జగన్ రెడ్డి 58 మంది ఎమ్మెల్యేలను, ఎంపిలను ఎందుకు మార్చాడో సమాధానం చెప్పాలన్నారు. వైసిపి పాలనలో జరిగిన అక్రమాలు, అరాచకాలు, దోపిడీలు, దౌర్జన్యాల వల్లనే తన ఎమ్మెల్యేలను, ఎంపిలను, మంత్రులను గెలిపించుకోలేని స్థితిలో ఉన్నాడన్నారు. పొన్నూరు బహిరంగ సభకు ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడానికి ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్య, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి బూర్ల రామాంజనేయులు, ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకురాలు భీమినేని వందనాదేవి, జనసేన ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు, కల్లూరి శ్రీనివాసరావు, బొబ్బిలి రామారావు, ఘంటసాల సోమశేఖర్, నూకవరపు బాలాజీ, కళ్ళం రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

గుంటూరు కళాపరిషత్ నాటకోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

జ్యోతి ప్రజ్వలనతో నాటకోత్సవాలను ప్రారంభిస్తున్న వెంకటేశ్వరరావు

గుంటూరు కళాపరిషత్ ద్వారా గత 26 సంవత్సరాలుగా ప్రయోగాత్మక కళాప్రదర్శనలు ఏర్పాటు చేస్తూ, ప్రేక్షకుల హృదయాలలో నిలిచిందని గుంటూరు కళాపరిషత్ అధ్యక్షులు పి.వి.మల్లిఖార్జునరావు అన్నారు. గుంటూరు కళాపరిషత్ 26వ వార్షిక నాటకోత్సవాలు శనివారం రాత్రి స్థానిక వెంకటేశ్వరా విజ్ఞాన మందిరంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభకు కళాపరిషత్ అధ్యక్షులు పి.వి.మల్లిఖార్జునరావు అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ కళ ప్రజలది అనే స్ఫూర్తితో పరిషత్‌ను ముందుకు తీసుకుపోతున్నామని చెప్పారు. ముఖ్య అతిథి అమరావతి ఉద్యమ నాయకులు డాక్టర్ వజ్జ రామలింగయ్య ప్రసంగించారు. సినిమా కళాకారుల కంటే నాటక కళాకారులకు ఎంతో శ్రమ ఉంటుందని గుంటూరు పౌరాణిక కళాకారుల సంఘం అధ్యక్షులు నలకా శ్రీనివాసరావు అన్నారు.యువత కళారంగంవైపు మరింతగా రావటానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కళాపరిషత్ ప్రధాన కర్యాదర్శి బి.పూర్ణ మాట్లాడుతూ ఎన్ని కష్టాలొచ్చినా నాటకం సజీవంగా ఉంటుందని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు అమ్మిశెట్టి శివ, గుమ్మడి నాగేశ్వరరావు, గౌరవ సలహాదారులు ఆలోకం పెద్దబ్బయ్య, ఉపాధ్యక్షులు నాయుడు గోపి పాల్గొన్నారు. మొదటగా ప్రదర్శించిన 'స్వప్నం రాల్చిన అమృతం' నాటిక భార్యా భర్తల అనుబంధాన్ని తెలియజెప్పింది.ఒక కాకి చనిపోతే అన్ని కాకలు చేరతాయి. బంధాలకు విలువనిచ్చే మనుషులకు కాకులకు ఉన్న జ్ఞానం లేకపోతే ఎలా అని ప్రశ్నించి నాటకం ఇది. కరీం నగర్‌కు చెందిన చైతన్యభారతి వారు ఈ నాటిక ప్రదర్శించారు. పిఎస్.నారాయణ మూలకథ సమకూర్చగా, పి.శివరామ్ నాటకీకరణ, రచన, రమేష మంచాల దర్శకత్వం వహించారు. తర్వాత రెండో నాటికగా ఇబ్రహీం పట్నంకు చెందిన వి.టి.పి.ఎస్.కల్చరల్ అసోసియేషన్ వారు ర్యాంకుల మాయాజాలంలో తల్లిదండ్రులు ఏవిధంగా చిక్కుకుంటున్నారో తెలియజేస్తూ నాటిక ప్రదర్శించారు. ఈనాటికను పిఎన్ఎం కవి రచించారు. చివరిగా మృగ్యమైపోతున్న బంధాలను గుర్తు చేసే నాటిక 'అమృత హస్తం'ను అమరావతి కల్చరల్ అసోసియేషన్ గుంటూరు వారు ప్రదర్శించారు. కావూరి సత్యనారాయణ రచించిన ఈ నాటికను ఏపూరి హరిబాబు దర్శకత్వం వహించారు.

ఆడుదాం ఆంధ్ర బ్యాడ్మింటన్ విజేతలు జాహ్నవి, జయశ్రీ

ప్రజాశక్తి- గుంటూరు

విజేతలతో నిర్వాహకులు, అధికారులు

ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో మంగళగిరి నియోజకవర్గ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలను శనివారం పెనుమాక జెడ్‌పిహెచ్‌ఎస్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీలను మంగళగిరి -తాడేపల్లి మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్ ప్రారంభించారు. ఉదయం జరిగిన మహిళల బ్యాడ్మింటన్ పోటీల్లో మంగళగిరి అర్బన్ యూనిట్ 'బి' టీమ్ జాహ్నవి, జయశ్రీ, దుగ్గిరాల టీమ్ రేష్మి, హిమబిందులపై 22-24, 21-19,21-14 తేడాతో విజయం సాధించారు. మధ్యాహ్నం జరిగిన ఫైనల్స్‌లో మంగళగిరి అర్బన్ యూనిట్ 'బి' టీమ్ జాహ్నవి, జయశ్రీలు తమ ప్రత్యర్థి మంగళగిరి అర్బన్ యూనిట్ 'ఎ' టీమ్ స్వాతి, అఖిలపై 21-14, 21-14 తేడాతో విజయం సాధించి, మంగళగిరి నియోజకవర్గ విజేతగా నిలిచారు. జాహ్నవి, జయశ్రీలు కుంచనపల్లి స్థాయి సెక్రటేరియట్ నుండి ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఉదయం జరిగిన పురుషుల బ్యాడ్మింటన్ పోటీల్లో మంగళగిరి అర్బన్ యూనిట్ 'బి' జితేంద్రకుమార్, శేఖర్‌రెడ్డిలు, మంగళగిరి అర్బన్ యూనిట్ 'ఎ' టీమ్ నాగరాజు, వెంకటస్వామిలపై 21-12, 21-12 తేడాతో విజయం సాధించారు. మధ్యాహ్నం జరిగిన ఫైనల్స్‌లో మంగళగిరి అర్బన్ యూనిట్ 'బి' టీమ్ తమ ప్రత్యర్థి దుగ్గిరాల టీమ్ సయ్యద్ గఫూర్, సతీష్‌లపై 21-8,21-16 తేడాతో విజయం సాధించి, నియోజకవర్గ స్థాయి విజేతలుగా నిలిచారు. తాడేపల్లి మండలం పెనుమాక సెక్రటేరియట్ నుండి జితేంద్రకుమార్, శేఖర్‌రెడ్డిలు ఈ పోటీల్లో పాల్గొన్నారు.

టిడిపిలో త్యాగధనులు ఎవరు?

సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు మరో నెల రోజుల్లో వస్తుందని భావిస్తుండగా టిడిపి అభ్యర్థుల ఎంపికపై ఇంకా అయోమయం కొనసాగుతోంది. వైసిపి ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఇన్‌ఛార్జిలలో మార్పులు చేస్తూ నూతన సమన్వయకర్తలను ఎంపిక చేసింది. పలు అభ్యర్థులు తొలి విడత ప్రచారాన్ని ముమ్మరం చేశారు. టిడిపి మాత్రం ఇంత వరకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఇంతవరకు చేపట్టలేదు. రాజధాని జిల్లా కావడంతో టిడిపికి సానుకూల వాతావరణం ఉంది. దీంతో కొన్ని నియోజకవర్గాల్లో ఆశావాహులు ఎక్కువ మంది ఉన్నారు. దీంతో సీనియర్‌లకు సైతం టిక్కెట్లు ఇస్తారో లేదో తెలియని పరిస్థితినెలకొంది. ఇప్పటి వరకు ఇన్‌ఛార్జిలుగా ప్రకటించిన వారికి కూడా టిక్కెట్ ఖరారు అవుతుందన్న గ్యారంటీ లేకుండా పోయింది. గత ఎన్నికల్లో గుంటూరు, పల్నాడు జిల్లాలో కేవలం గుంటూరు పశ్చిమ స్థానం ఒక్కటే టిడిపి గెలిచింది. మిగతా 13 చోట్ల ఘోర పరాజయం చవిచూసింది. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వంపై వ్యతిరేకత ఉన్నా టిడిపి పూర్తిగా తమకు అనుకూలంగా మల్చుకోలేకపోతుందని పార్టీ క్యాడర్‌లో చర్చ జరుగుతోంది. ఇప్పటికీ వైసిపి నాయకులతో వ్యాపార సంబంధాలు నిర్వహిస్తున్న వారు లేకపోలేదు. జనసేనతో పొత్తు అంశం ఇంకా కొలిక్కిరాలేదు.

వీక్షణం

బిజెపితో పొత్తు నిర్ణయం కోసం వేచి చూస్తుండటం వల్ల అభ్యర్థుల ఖరారులో జాప్యం జరుగుతోందని సీనియర్లు వాపోతున్నారు. బిజెపి, జనసేన ఎక్కువ సీట్లు ఆశిస్తే టిడిపి నుంచి తప్పుకునే వారు ఎవరు అన్న చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే తెనాలి నుంచి నాదెండ్ల మనోహర్‌ను జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించగా టిడిపి నుంచి తాను పోటీలో ఉన్నానని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తన వంతు కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. తెనాలిలో ఆలపాటికి అవకాశం లేకపోతే జిల్లాలో ఎక్కడ అవకాశం ఇస్తారన్నదీ ఇంకా స్పష్టత రాలేదు. మరో వైపు నియోజకవర్గాల వారీగా ప్రస్తుతం ఉన్న ఇన్‌ఛార్జిలకే టిక్కెట్‌లు ఇవ్వాలా లేక కొత్త వారికి అవకాశం ఇవ్వాలన్న అనే అంశంపై వివిధ సర్వే సంస్థల ద్వారా సర్వే చేయిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఇన్‌ఛార్జిలలో సగం మందికి టిక్కెట్లు దక్కే అవకాశం లేదంటున్నారు. గుంటూరు నగరంలో రెండు స్థానాలపై అయోమయం నెలకొంది. జనసేన పొత్తుతో టిడిపికి చెందిన ఇన్‌ఛార్జిల పరిస్థితి గందరగోళంలో పడింది. గుంటూరు,పల్నాడు జిల్లాల పరిధిలో ఇంత వరకు బిసి అభ్యర్థుల ఎంపికపై టిడిపి నాయకులు దృష్టి సారించకపోవడం చర్చనీయాంశంగా మారింది. గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో కనీసం ఇద్దరు బిసి అభ్యర్థులను ఎంపిక చేయాలని సర్వే సంస్థలు సూచించినట్టు తెలిసింది. ఇప్పటికే వైసిపి నర్సరావుపేట లోక్‌సభతోపాటు బిసిలకు రెండు అసెంబ్లీ సీట్లు కేటాయించింది. గుంటూరు లోక్‌సభ పరిధిలో ముగ్గురు మహిళలకు అవకాశం ఇచ్చింది. సోషల్ ఇంజినీరింగ్‌పై టిడిపి దృష్టి సారించడంలేదన్న విమర్శలు ఉన్నాయి. జనసేన పొత్తు, బిసి అభ్యర్థులకు ప్రాధాన్యత, ముస్లింకు స్థానం కల్పించడం, గత ఎన్నికల్లో పరాజయం పాలైన వారిలో ఎంతమందికి తిరిగి ప్రజల్లో సానుకూలత ఉందనే అంశాలపై టిడిపిలో ఇంకా స్పష్టత రాలేదు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వైసిపి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయగా టిడిపికి కనీసం మరో పక్షంరోజులసమయం పట్టే అవకాశం ఉందంటున్నారు. ఫిబ్రవరి రెండో వారం తరువాతే టిడిపి అభ్యర్థుల ఎంపిక ఖరారు అవుతుందని తెలిసింది. గత ఎన్నికల్లో కూడా చివరి వరకు అభ్యర్థుల ఎంపిక జరగకపోవడం వల్ల చాలానష్టపోయామని టిడిపి సీనియర్ నాయకులు వాపోతున్నారు.

(ఎ.వి.డి.శర్మ)